# HANNA KRUPA®

Christian Devotional Monthly Magazine

సంపుటి : 10 సంచిక : 9

ప్రభువగు యెహోవాయే నాకు బలము

THE NATIONAL CHURCH OF INDIA 1958

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| దివ్య బ్రాహ్మణుడు.... | గుండాబత్తిని | 4 |
| మరుగైన ఇశ్రాయేలు.... | హన్నాకృప డెస్క్ | 6 |
| లోకం తీరు | హన్నాకృప డెస్క్ | 8 |
| హతసాక్షులు | శ్రీమతి ఆలూరు నిర్మలా మ్యాత్యూస్ | 9 |
| యేసుప్రభువు అల్లాతో సమానుడు | గుండాబత్తిని | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ॥టి.యస్.వి.ప్రసాదరావు, గుంటూరు | 12 |
| ఫిబ్రవరి నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో .... | కొడవటికంటి | 16 |
| ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యాలు | శ్రీమతి రత్నకుమారి హానోకు,ఇబ్రహీంపట్నం | 18 |
| నేను - నా కుటుంబము | శ్రీమతి విక్టోరియ రుక్మిణి,మార్కాపురం | 19 |
| ప్రయాణంలో ఓ మజిలి | రాజేంద్ర | 20 |
| కీ॥శే॥వై.యస్.చిన్నకొండా రెడ్డి | శ్రీ.వై.యస్.ప్రకాశ్ రెడ్డి, పులివెందుల | 22 |
| సాక్ష్యము | శ్రీమతి శారా అబ్రాహాము, కాకినాడ | 24 |
| గొల్లపల్లి నతానియేలు | ఎన్.యమ్.సుందరమణి గిడియన్ | 26 |
| యేసు కథ | కొడవటికంటి | 28 |
| ...పరులే నిన్ను పొగడదగును | సామ్యేల్ రాజేంద్ర | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

**9866716506**


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

# జీవనమంతయు...



యేసుప్రభువు ఫిలిప్పును పరీక్షించాలనుకున్నాడు. అతని విశ్వాసము ఎంత ఉన్నది?

శిష్యులు అందరూ ధర్మశాస్త్రము తెలిసినవారే. యూదులందరు తమ పిల్లలను అయిదవ సంవత్సరము నుండి సమాజ మందిరమునకు పంపిస్తారు. అక్కడ వారు ధర్మశాస్త్రము అంటే ఆదికాండము నుండి ద్వితియోపదేశ కాండము వరకు పన్నెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు అంటే ఏడు సంవత్సరాలు కంఠత పెడతారు. అది వారి ప్రాథమిక విద్య. అప్పుడే ప్రవక్తల గ్రంథాలు కూడా చెబుతారు కానీ ప్రవక్తల గ్రంథాలు కంఠత పెట్టరు.

ఎలీషా దగ్గరకు తేబడిన ఇరవై రొట్టెలు వంద మందికి సరిపోతాయా? అని వారు అనగా మిగులుతాయి అని ప్రభువు చెప్పాడని ఎలీషా అంటున్నాడు.

ఇప్పుడు ఈ ఆహారం పెట్టే అవసరం ప్రభువే రేపెట్టాడు. వారు ఆయనను అన్నం అడుగలేదు. అడవిలో భోజనము ఎవరు అడుగుతారు?

ఫిలిప్పును పరీక్షించుటకు ప్రభువు అతనిని అడిగాడు. ఇంతకుముందు త్రాగే నీళ్ళను ద్రాక్షారసముగా మార్చాడు కానీ అయిదు రొట్టెలను అయిదు వేలమంది పురుషులకు, (స్త్రీలు పిల్లలు కాక) ఆహారం పంచి పెట్టి ఇంకా మిగిలించగలరా? మిగిలించటం అలా ఉన్నా అసలు అందరూ తలా కొంచెం కొంచెం తీసుకున్నా 200 దేనారములు చాలవనుకున్నాడు ఫిలిప్పు.

యేసుప్రభువు వెంట ఉన్న శిష్యులు ఇలా మాట్లాడుతున్నారు. యేసుప్రభువు దగ్గర శిష్యులుగా చేరినప్పుడు వీరు 'పార్ట్‌టైం' సేవకులు. ఇటు చేపలు పట్టుకొని అమ్ముకొనేవారు, అప్పుడప్పుడు ఆయనతో తిరిగేవారు. కానీ రాత్రంతా వీరు చేపల కొరకు కష్టపడినా చేపలు దొరకలేదు. ప్రభువు ఉదయాన్నే వారి దగ్గరకు వచ్చి వారి దోనెలో కూర్చుని వాక్యము బోధించి ఇక చేపలు పట్టమన్నారు. రాత్రంతా ఏమి దొరకలేదయ్యా! వలలు కడుక్కొంటుంటే నువ్వు చూస్తున్నావుగా! అని మనసులో అనుకొనినా – నీ మాట ప్రకారం వల వేస్తాము అని రెండు దోనెలు మునుగునంత విస్తారమైన చేపలు పట్టారు. పేతురు, అందరు విస్మయమొందిరి. ఇంత పెద్ద చేపలరాశిని అంతకు ముందు వారేనాడు చూడలేదు. అందుకే విస్మయమొందారు. ఆ చేపలరాశిని జబదయకు, పాలివారికి అప్పజెప్పి పేతురు, అంద్రెయ, యాకోబు, యోహాను యేసుతో 'ఫుల్‌టైం' వర్కర్సు అయ్యారు.

అప్పటినుండి నిమిషం, నిమిషం యేసు చేసే ఆశ్చర్యకార్యాలు చూస్తూనే ఉన్నాడు. కానీ ఇప్పుడు శిష్యులు ఈ జనసమూహమును పంపించివెయ్యి. వారు వెళ్ళి ఎక్కడైనా భోజనము కొనుక్కొని తింటారు అని అంటే ప్రభువు – మీరే వారికి అన్నం పెట్టండి అన్నాడు.

ఆల్‌రైట్ – అయ్యా! నువ్వు పెట్టమంటే ఎందుకు పెట్టము అనలేదు. కానీ డబ్బులు లెక్కపెట్టారు.

యేసును ఎరిగిన నాటనుండి, విశ్వాస జీవితంలో మనం అడుగు పెట్టిన నాటనుండి ఆయన మన జీవితాలలో ఎన్ని ఆశ్చర్యకార్యాలు చేశాడు? మనం మరచిపోతాము. అందుకని మన చేతిలో డబ్బుని దేవుని పనికి ఇవ్వాలంటే రెండువందల దేనారములు చాలవే? అంటాము. అది ఎంత చిన్నదైనా నీ జీవనమంతా ఆయన అనుగ్రహించాడు. ఆయన ఆశ్చర్యకార్యాలు జరిగిస్తాడు.

ఈ అయిదు రొట్టెలు, రెండు చిన్న చేపలు ఇంత మందికి ఇవి ఏ మాత్రము అంటే – వారు తృప్తిగా తిన్న తర్వాత తలా ఒక గంప, రొట్టెలు, చేపలు – వడ్డించటంలో కష్టపడిన పన్నెండు మంది శిష్యులకు బోనస్‌గా వచ్చాయి.

మనల్ని విస్తారముగా దీవించాలని ప్రభువు కొన్ని పద్ధతులు ప్రవేశపెట్టాడు. అదే – దశమభాగము ఇవ్వటం, కృతజ్ఞతార్పణలు. దీని చేసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదను అని ప్రభువు సెలవిచ్చాడు.

**(సశేషం)**

# దివ్య బ్రాహ్మణుడు - ప్రభువైన యేసుక్రీస్తు!

గుండాబత్తిని

**మరొకసారి యేసు సమరయ స్త్రీతో చేసిన సంభాషణ చూడండి :-**

అందుకు యేసు – ఈ నీళ్ళు త్రాగు ప్రతివాడును మరల దప్పిగొనును. నేనిచ్చు నీళ్ళు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు. నేను వానికిచ్చు నీళ్ళు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటిబుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను. ఆ స్త్రీ ఆయనను చూచి – అయ్యా! నేను దప్పిగొనకుంటునట్లును, చేదుకొనుటకింత దూరము రాకుండుటకును ఆ నీళ్ళు నాకు దయచేయుమని అడుగగా, యేసు – నీవు వెళ్ళి నీ పెనిమిటిని పిలుచుకొని ఇక్కడికి రమ్మని ఆమెతో చెప్పెను. ఆ స్త్రీ – నాకు పెనిమిటి లేడనగా, యేసు ఆమెతో – నాకు పెనిమిటి లేడని నీవు చెప్పిన మాట సరియే; నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి. ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటి కాడు. సత్యమే చెప్పితివనెను. అప్పుడా స్త్రీ – అయ్యా! నీవు ప్రవక్తవని నేను గ్రహించుచున్నాను.

**యోహాను 4 :13 – 19**

ఆ స్త్రీ తన కుండ విడిచిపెట్టి ఊరిలోనికి వెళ్ళి – మీరు వచ్చి, నేను చేసినవన్నియు నాతో చెప్పిన మనుష్యుని చూడుడి; ఈయన క్రీస్తు కాడా? అని ఆ ఊరివానితో చెప్పగా వారు ఊరిలో నుండి బయలుదేరి ఆయన యొద్దకు వచ్చుచుండిరి.

**యోహాను 4 : 28 – 30**

ఇలా ఇంకను చాలా చెప్పవచ్చును. ఇందు మూలముగా తెలుసుకొనవలసినది ఏమనగా – యేసు ప్రభువు కూడా సర్వాంతర్యామి, సర్వమును ఎరిగినవారు.

**అవిచ్ఛిన్నమైన ఆనందము గలవాడు :-**

అవిచ్ఛిన్నమైన ఆనందము గలవాడనగా – విచ్ఛిన్నము గాని – ఆనందము గలవాడు. లేక కష్టనష్టాల యందు చెరగని ఆనందము గలవాడని అర్థము.

ఈ గుణ లక్షణమును కూడ యేసు ప్రభువులో చూడగలము. యేసు ప్రభువు ఒక ప్రత్యేక, బృహత్తర ప్రణాళిక కలిగి ఈ లోకానికి వచ్చారు.

ఆయనకు అడుగడుగున అవాంతరాలు వస్తూనే ఉండేవి. ఆయనకు వ్యతిరేకంగా ఎన్నో కుట్రలు! ఆయనపై ఎన్నో హత్యా ప్రయత్నాలు! ఎన్నో అపార్థాలు ! ఎన్నో నిందలు! ఎన్నో దూషణలు!

ఎన్ని అవాంతరాలు, అడ్డంకులు, ప్రతికూలతలు, వ్యతిరేకతలు వచ్చిననూ, ఆయన యొక్క ఆనందం విచ్ఛిన్నము కాలేదు. సిలువపైన 'సమాప్తమైనదని' చెప్పి తన ప్రాణము విడిచేవరకు ఆయన జీవితములో ఎక్కడ అపజయం లేకుండ తాను వచ్చిన కార్య సాఫల్యము కొరకు నిలకడగా నిలబడినారు.

**అప్రమేయుడు :-**

అప్రమేయుడు అను మాటకు ఎవరి ప్రమేయము లేనివాడు లేక ఎవరి ప్రమేయము అవసరము లేనివాడు అని భావము.

ఈ గుణ లక్షణాన్ని కూడ మనము యేసు ప్రభువులో చూడగలము. ఆయన దేవుని అద్వితీయ కుమారుడు, సృష్టికర్త, రక్షకుడు, ప్రభువు. కావున ఆయనకు ఎవరి ప్రమేయం అవసరం లేదు. యేసయ్య సార్వభౌమాధికారము గలవారు. కొన్ని వాక్యాలు చూడండి:-

"ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని, మనుష్యుని పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసుకొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా, విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించుకొనెను. అందుచేతను, పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రిందున్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన

దేవుని మహిమార్థమై, యేసు క్రీస్తు ప్రభువని ఒప్పుకొను నట్లును, దేవుడాయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను."

**ఫిలిప్పి 2 : 6 – 11**

యేసు ప్రభువు ఈ లోకములో ఉండగా, ఆయన ఆజ్ఞాపించగానే, దయ్యాలు మనుష్యులను విడిచిపెట్టి వెళ్ళి పోయేవి. ఆయనలో ఉన్న అధికారమును, ప్రభావమును చూచి ప్రజలు ఆశ్చర్యపోయేవారు.

**మార్కు 1 :27, లూకా 4 : 36**

ఆయన మాట సెలవియ్యగా గాలి, సముద్రము లోబడుటను చూచి, ప్రజలు భయభ్రాంతులైపోయేవారు.

**మార్కు 4 : 41**

భూలోకము పుట్టినది మొదలుకొని, పుట్టు గ్రుడ్డివాని కన్నులు తెరిచిన వారు యేసు తప్ప ఎవరూ లేరని వారు ఆశ్చర్యపోయినారు.

**యోహాను 9 : 32, 33**

ఆయన అన్ని రకాల రోగులను బాగుచేయుట మాత్రమే గాక, చనిపోయన వారిని సహితము బ్రతికించే వారు. **మత్తయి 15:29–31, మార్కు 7:37**

**స్వానుభవముతో గ్రహింపదగిన వాడు :–**

జ్ఞానము రెండు రకాలు. **1.** ఊహించి చెప్పిన జ్ఞానము, **2.** అనుభవించి చెప్పిన జ్ఞానము. ఊహించి, ప్రభువునకు వ్యతిరేకంగా ఎంతో చెప్పవచ్చు. అలాంటి వారు – ఆయన గురించి చాలా వ్యతిరేకంగా చెప్పారు. అనుభ వించి చెప్పినవారు ఏమని చెప్పారో చూడండి :

**1. బాప్తీస్మమిచ్చు యోహాను :–**

నేను ఆయనను ఎరుగనైతినిగాని, నీళ్ళలో బాప్తీస్మ మిచ్చుటకు నన్ను పంపినవాడు – నీవెవనిమీద ఆత్మ దిగి వచ్చి నిలుచుట చూతువో ఆయనే పరిశుద్ధాత్మలో బాప్తీస్మ మిచ్చువాడని నాతో చెప్పెను. ఈయనే దేవుని కుమారుడని నేను తెలుసుకొని సాక్ష్యమిచ్చితి ననెను.

**యోహాను 1 : 33, 34**

**2. యోహాను శిష్యులు :–**

మరునాడు మరల యోహానును అతని శిష్యులలో ఇద్దరును నిలుచుండగా అతడు నడుచుచున్న యేసు వైపు చూచి – ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల అని చెప్పెను. అతడు చెప్పినమాట ఆ ఇద్దరు శిష్యులు విని యేసును వెంబడించిరి. యేసు వెనుకకు తిరిగి, వారు తన్ను వెంబడించుట చూచి, మీరేమి వెదకుచున్నారని వారినడుగగా, వారు – రబ్బీ, నీవు ఎక్కడ కాపురమున్నావని ఆయనను అడిగిరి. రబ్బీ యను మాటకు బోధకుడని అర్థము. వచ్చి చూడుడని ఆయన వారితో చెప్పగా, వారు వెళ్ళి, ఆయన కాపురమున్న స్థలము చూచి, ఆ దినము ఆయన యొద్ద బసచేసిరి. అప్పుడు రమారమి నాలుగు గంటల వేళ ఆయెను. యోహాను మాట విని ఆయనను వెంబడించిన ఇద్దరిలో ఒకడు సీమోను పేతురు యొక్క సహోదరుడైన అంద్రెయ. అతడు మొదట తన సహోదరుడైన సీమోనును చూచి – మేము మెస్సీయను కనుగొంటిమని అతనితో చెప్పి, యేసునొద్దకు అతని తోడుకొని వచ్చెను. **యోహాను 1 : 35 – 42**

**3. నికోదేము :–**

యూదుల అధికారియైన నికోదేమను పరిసయ్యు డొకడుండెను. అతడు రాత్రియందు ఆయన యొద్దకు వచ్చి – బోధకుడా, నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము. దేవుడు నీకు తోడైయుంటేనే గాని నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేడని ఆయనతో చెప్పెను. **యోహాను 3 : 1,2**

**4. పిలాతు భార్య :–**

అతడు న్యాయపీఠము మీద కూర్చుండి యున్నప్పుడు, అతని భార్య – నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు; ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితి నని అతని యొద్దకు వర్తమానము పంపెను.

**మత్తయి 27 : 19**

**(సశేషం)**

# మరుగైన ఇశ్రాయేలు పది గోత్రాలు

పదహారవ శతాబ్ది అంతమునకు "అబ్రాహాము ఫెరినోల్" అనే ఖగోళ శాస్త్రజ్ఞుడు, విద్యావేత్త – మాయమైన పది గోత్రములవారు ఎర్ర సముద్రము మీదుగా మక్కా వెళ్ళే దారిలో ఓ ఎడారిలో నివశిస్తున్నారని యాత్రికులు చెప్పినట్లుగా తెలిపాడు. అతను గంగానదిని గోజాను నదిగా చెబుతూ తూర్పు భారతీయులు బెనీ ఇశ్రాయేలుగా (ఇశ్రాయేలుకు ప్రత్యామ్నమైన నామము) పిలువబడుచున్నారని చెప్పి ఈ 'బెనీ ఇశ్రాయేలీయులు' ఇప్పటి ఇశ్రాయేలు దేశములో కొందరు నివశిస్తున్నారు. వారు ఓ ప్రత్యేకమైన తెగగా 70లో రోమా నుండి పంపివేయబడిన యూదులు అయివుంటారని ఎక్కువమంది నమ్ముచున్నారు.

భూగోళ జ్ఞానము లేని వారు, ఇండియాను అబిసీనియాగా భావించి ఈ పదిగోత్రములవారు ఆఫ్రికాలో ఉన్నారని చెబుతుంటారు. ఫెలాషీము అనే నల్లజాతి యూదుని వలన ఈ గందర గోళము ఏర్పడినదని చెప్పవచ్చును.

ఖగోళశాస్త్ర జ్ఞానము పెరిగిన తర్వాత నేడు ఈ పది గోత్రములను గురించిన క్రొత్త సంగతులు వెలుగులోనికి వచ్చుచున్నవి.

ఆఫ్రికా నుండి ఆస్ట్రేలియా వరకు నివశించే అతి పురాతనమైన తెగల మనుష్యులు తప్పిపోయిన పదిగోత్రముల వారని చెప్పుకొంటున్నారు.

అమెరికాని కనుక్కొనిన కోలంబస్ కూడా తొలి దశలో అక్కడి వారంతా ఆ కోవకే చెందిన వారని నమ్మాడు.

16వ శతాబ్దిలో అక్కడ నుండి వచ్చిన అబ్రాహాము యాగిత్ అనే అతను అక్కడివారు అంటే అబిసీనియ నుండి వచ్చినవారు, అక్కడ నివశించే వారి గొప్పతనము గురించి చాలా గొప్పగా చెప్పారు. మిలన్ వాడైన విన్‌సెంట్‌ని టర్కీ దేశస్తులు 25 సంవత్సరములు బంధించి ఉంచి వదిలారు. ఆయన ఫెజ్ నుండి ఇండియా నదిని దాని దగ్గర్లో ఎర్రని ధూమ్రవర్ణ వస్త్రములు ధరించిన యూదు లనేకులను తాను చూసినట్లుగా చెప్పాడు. మరియు వారందరు ఏడుగురు రాజులచే పాలింపబడుచు ఏ సుల్తాన్ ని కాని ఇంకా ఏ తెగ పెద్దలనైనా సమ్మతించరు అని చెప్పాడు.

ఈ విషయాలను ఇండియా లోని మలబారు రాజు కొచ్చిన్‌లో నివశించే యూదులకు రెండు ఇత్తడి పలకలమీద వ్రాసి ఇచ్చిన శాసనమును ధృవీకరించుచున్నవి.

1630 శతకములో 'సోలోనికన్' యూదుడు ఒకడు ఇథియోపియాను దర్శించాడని అక్కడ శాంబాటియా నదిని చూచానని చెప్పాడు. 1646లో బారాకు అనే వ్యక్తి తను పర్షియాలో 'మాల్కియేలు' అనబడే 'నఫ్తాలి' గోత్రికుని చూచానని చెప్పాడు. 'మోషే పిల్లలమని' చెప్పుకునే జనాంగమునకు, రాజైన వాని వద్ద నుండి ఒక ఉత్తరాన్ని తీసుకొని వచ్చి – 'అజులియా' అనే వ్యక్తికి ఇస్తే యాకూచ్ అనే పత్రిక విలేకరి 1666 లో **సఫెర్** అనే పత్రికలో ప్రచురించినది. ఈ విధముగా తప్పిపోయిన ఈ పది గోత్రముల ఇశ్రాయేలీయులను గురించి 17వ శతాబ్దిలో అనేక వదంతులు పుట్టాయి.

ది క్రిస్టియన్ మిల్లినియమ్ అనే పత్రిక ఇశ్రాయేలు జనాంగమునకు విడుదల 1666లో మెస్సయ్య ద్వారా ప్రాప్తించబడుతుందని చెప్పాడు.

అంతే కాకుండా స్కాట్‌ల్యాండ్ దేశము పొలిమేరలలో ఈ పది తెగల వారసులచే నడిపించబడుచున్న ఓ పెద్ద ఓడ ఎర్రని పరదాలు కట్టబడి నడిపించబడినదని, శబ్బటాల్ జేవి అనే అతను తానే మెస్సయ్యనని చెప్పుకొన్నాడు.

పేరు ప్రఖ్యాతలు గడించి యున్న ఆమ్సడన్ దామ్ రబ్బీ మనష్షె బెగ్ ఇశ్రాయేలు (1604 – 5) ది హోప్ ఆఫ్ ఇశ్రాయేలు అనే కరపత్రిక ద్వారా 12వ శతాబ్దిలో ఇంగ్లాండు రాజైన రెండవ ఎడ్వర్డు రాజుచే దేశ బహిష్కరణకు గురియైన యూదుల నందరిని ఇంగ్లాండు దేశమునకు ఆహ్వానించవలసినదిగా కోరారు. అప్పుడు కానీ మెస్సయ్య ఈ లోకము

నకు వస్తాడు. ఎందుకంటే మెస్సయ్య వచ్చినప్పుడు ప్రపంచం లోని అన్ని ప్రదేశాల నుండి యూదులు ఆయనను సమకూడ వలసియున్నది. కనుక యూదులను బ్రిటన్‌కు ఆహ్వానించ వలసియున్నది. ఈక్వెడార్ (దక్షిణ అమెరికా)లోని 'క్విటో' పట్టణంలోని రబ్బీల (యూదా పెద్దలు) విచారణ ద్వారా తెలియజేయబడిన మారినో అంటే ఆంటినో మాంటెనోము ద్వారా ప్రేరేపింపబడిన మనష్షే – యోసేపు గోత్రము వారు (మనష్షే – ఎఫ్రాయీము) సముద్రము మధ్యలో నివశిస్తు న్నారని చెప్పారు. మెక్సికోలోను దక్షిణ మధ్య అమెరికాలోను, ఇండియాలోను మిగిలిన గోత్రములవారు కూడ ఉన్నారని మనష్షే చెప్పాడు.

మెక్సికోలోని కింగ్స్‌బరో రాజు మెక్సికో వారు మాత్రమే తప్పిపోయిన పదిగోత్రాల ఇశ్రాయేలీయులని నిరూపించటానికి తన జీవితమంతా వెచ్చించి మెక్కికో యొక్క 'పురాతన చరిత్ర' అనే గ్రంధము వ్రాశారు(1837 – 45) ఇదే కధనాన్ని ఉత్తర అమెరికాలోని 'తామస్ ధరోగుడ్' అనే అతను (లండన్ 1650) 'అమెరికాలోని యూదులు' అనే గ్రంధములో నార్త్ అమెరికాలోని, మెక్సికోలోని యూదులు వారేనని వ్రాశాడు. వీరిని అమెలిండ్సు అని పిలిచారు.

వీరు సున్నతి చేయించుకొని, విగ్రహాలు లేని ఆరాధన, వారి ప్రార్ధనలు హెబ్రీభాషలో ఉంటాయి.

1836లో మెజస్ ఎడాహ్రి అనే అతను శాంబ ట్యాక్ నది అవతల నివశించే తప్పిపోయిన పది గోత్రముల చరిత్ర అనే గ్రంధము వ్రాశాడు. ఆ పుస్తకము వలన ప్రేరేపితులైన వారు గుంపులు గుంపులుగా 'మోషే పిల్లలను' వెదకటానికి బయలుదేరారు. వారిలో సామ్యూల్ పినాక్ అనే అతను 'ఎమని'లో 15 రోజులు వెదకి 'దాను' గోత్రికుడు ఒకడు గొఱ్ఱెలను మేపుచూ కనిపించినట్లుగా చెప్పాడు. 1854లో అబ్రామ్ – మా ఆరబీ అనే అతను ఈ పది గోత్రముల ఇశ్రాయేలీయులను వెదుకుటకు బయలుదేరి మూడు సంవత్సరముల అవిరళ కృషి చేసి "డొలిడ్ ఆశ్కినజి" అతనిని 'అబిసీనియ' లో కనుగొన్నాడు.

యూదులు కానివారు అనేకులు మేము తప్పిపోయిన పది గోత్రముల వారమని చెప్పుకొంటారు. అటువంటి వారే 'నెస్టోరియన్'లు మెసపటేమియా వారును చెబుతారు.

"అమెరికాను పరిశీలన" అనే గ్రంధములో నెస్టోరియన్ అనే తెగవారు చాలా విషయాలలో – తీసుకొని పోబడిన పదిగోత్రములకు సంబంధించిన వారిగా కనబడు చున్నారని స్మిత్ – వైట్ అనే చరిత్రకారులు చెబుతున్నారు. అమెరికన్ బోర్డ్ ఆఫ్ ప్యారిస్ మిషన్ అనే సంస్థకు సంబంధించిన అమెరికా వైద్యాధికారి – ఈ నెస్టోరియన్‌ల మూలమును విచారించి, పరిశోధించి జోసఫ్ ఫ్లావియన్ అనే యూదా చరిత్రకారుడు చెప్పిన విధముగా తీసుకొని పోబడిన పది ఇశ్రాయేలు గోత్రములు నివశించిన ప్రదేశాల లోను పరిశిలించిన రోమా పరిపాలనలో అంటే వారు కొనిపోబడిన 700 సంవత్సరములకు కూడా నెస్టోరియన్‌లో అక్కడే జీవించారని చెప్పారు.

వారు మాట్లాడే భాష కూడా క్రొత్త నిబంధన కాలములో అక్కడి వారు మాట్లాడిన యూదా భాషవలె తోచును. అంతేకాక వారు కృతజ్ఞతార్పణలను, మొదటి పంటను దేవునికి సమర్పించటము వంటి యూదుల ఆచారములను కలిగి యున్నారని తెలుస్తుంది. వారు సబ్బాతు ముందు రోజు సిద్ధపడే రోజును ఆచరించి వారి పేర్ల అన్నీ యూదుల పేర్లు పెట్టుకొన్నారు.

నెస్టోరియాకుల లేక తప్పిపోయిన పదిగోత్రములు 19వ శతకము చివరిలోను, 20వ శతాబ్ది ప్రారంభములోను టర్కీవారును, 'కర్ద్సు'ను ఊచ కోత కోసిన ఆర్మీనీయన్లు అయి ఉన్నారు అని చెప్పారు.

ఈ పది గోత్రములు నివశించిన చోటునే నివశించిన యాజిద్సు – లేక సాతాను భక్తులు కూడా ఈ పది గోత్రికులని – ఎందుకంటే వారు కూడా సున్నతి ఆచారము కలిగి మొదటినెల 14వ తారీఖున పస్కాను ఆచరించి పస్కాపశువును వధించి భుజించుతారు. లేవీయులు నిర్వహించే చాల కార్యక్రమములు చేస్తారు.

**(సశేషం)**

5

# లోకంతీరు

-చంటి

ఎంతో మంచి జీవితాన్ని అనుగ్రహించే దేవుని దగ్గరకు మనిషి రాలేకపోవడానికి కారణం దేవున్ని హృదయపూర్వకంగా నమ్మలేకపోవడమే. మనం దేవున్ని హృదయపూర్వకంగా నమ్మలేకపోవడానికి కారణాలు ఏంటి? మనం ఏ ఏ విషయాల్లో దేవున్ని నమ్ముతాము? అసలు దేవుడు ఎవరు? దేవుడు ఉన్నాడో లేడో మనం ఎలా తేల్చుకోవాలి? దేవుడు మనకు ఏ ఏ విషయాల్లో సహాయం చేస్తాడు? దేవుడు వుంటే మనిషికి ఎందుకు ఇన్ని కష్టాలుపెట్టాడు?

ఇలాంటి ఎన్నో ప్రశ్నలు దేవున్ని అన్వేషించే ప్రతి మనిషిని నిత్యం తొలుస్తుంటాయి. ఆదాము నుండి ఇప్పటి వరకు ఈ భూమ్మీద జీవించి, చనిపోయిన వారు వేలకోట్లలో ఉండొచ్చు. చనిపోయిన వాళ్ళలో గొప్ప గొప్ప వాళ్ళు ఉన్నారు. దేవుడు తన స్వహస్తాలతో సృజించిన ఆదాము, భూమ్మీద ఎక్కువ కాలం జీవించిన మెతూషెల (969 సం॥లు), విశ్వాసులకు తండ్రి అయిన అబ్రాహాము, భూమ్మీద సాత్వీకుడు, దేవుని ఇల్లంతటిలో నమ్మకమైన మోషే, దేవుని చిత్తానుసారుడైన దావీదు, భూమ్మీద అత్యంత జ్ఞానవంతుడు, ధనవంతుడు అయిన సొలొమోను, క్రీస్తును పోలి నడుచుకున్న పౌలు, ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్, గొప్ప అందగత్తెగా పేరు తెచ్చుకున్న క్లియోపాత్ర, ఇండియాలో తన చివరి శ్వాస వరకు పేదల కోసం పాటుపడ్డ మదర్ తెరీసా అందరూ చనిపోయారు.

ఎప్పుడు చనిపోతామో తెలియదు. చాలాకాలం బ్రతుకుతాములే నిదానంగా దేవుని దగ్గరకు వెళ్ళొచ్చు, వీలు చూసుకొని దేవుని పని చెయ్యొచ్చు, చావబోయే ముందు దేవునికి సమర్పించుకుందాము అని చాలామంది అనుకుం టుంటారు. అలా అనుకోవడం వల్ల దేవుడు అనుగ్రహించే సంతోషకరమైన జీవితాన్ని దూరం చేసుకుంటారు.

సరే, అంతా బాగానే వుంది. మనుషులన్నాక ఎన్నో బలహీనతలు ఉంటాయి. కొన్నిటిని అధిగమిస్తారు, కొన్నిటిని అధిగమించలేరు. అయితే దేవున్ని నమ్మేవారికి దేవుడు వారి బలహీనతలను అధిగమించడానికి సహాయం చేస్తాడు. కొన్నిసార్లు దేవుడు ఆయన బిడ్డల్ని పరీక్షిస్తాడు. ఎందుకంటే వాళ్ళు దేవునిలో ఇంకా ఎదగటానికి, దేవున్ని ఇంకా నమ్మటానికి. అలాంటి పరీక్షలని మనం నిశితంగా గమనించు కోవాలి. వాక్యం మనలో లోతుగా వుంటే అలాంటి పరీక్షలని తేలిగ్గా గుర్తించవచ్చు. ఎప్పుడైతే మనం మన జీవితాన్ని దేవునికి అప్పజెప్తామో అప్పుడు దేవుడు మన యొక్క మొత్తం బాధ్యత తానే తీసుకుంటాడు.

దేవుడు మనిషిని తన స్వరూపముతో, తన పోలిక చొప్పున చేశాడంటేనే దేవుడు మనిషిని ఎంత ప్రేమించాడో అర్థం చేసుకోవచ్చు. సృష్టి మొత్తాన్ని నోటి మాటతో చేసి మనిషిని మాత్రం తన స్వహస్తాలతో చేశాడు. చేతితో స్పృశించాడు. తాకటంలో తన ప్రేమని చూపించాడు. తన నోటిలో నుండి నరుని నాసికారంధ్రములలోకి జీవవాయువును ఊదాడు. దేవుడు మనిషిని ఎంత ప్రేమించాడంటే తను మనిషిని సృజించటానికి ముందే మనిషికి అవసరమైన ప్రతీది మనిషికోసం సృజించాడు. మనిషిని సృజించాక దేవుడు ఇంకేమి సృజించలేదు. స్త్రీని మనిషిలో నుండి తీశాడు గనుక స్త్రీ ప్రత్యేమైన సృష్టికాదు.

దేవుడు మనిషిని సృజించాక వారికి స్వేచ్ఛ ఇచ్చాడు. ఆ స్వేచ్ఛకి అర్థమే 'మంచి చెడ్డల తెలివినిచ్చే చెట్టు'. దేవుడు ఆ చెట్టును వేయకపోయినట్లయితే మనిషి జీవితం యాంత్రిక మైనదిగా ఉంటుంది. దేవుడు మనిషికి స్వేచ్ఛ యిచ్చింది మనిషి తనను సృష్టించిన సృష్టికర్తను గుర్తించి తనకు తానుగా తన సృష్టికర్తకు కృతజ్ఞతా భావంతో దేవుడు చెప్పిన ఆజ్ఞలను అనుసరించటానికి. కాని మనిషి తన స్వేచ్ఛని దుర్వినియోగం చేస్తూనే ఉన్నాడు. స్వచ్ఛందంగా తన జీవితాన్ని దేవునికి ఇవ్వడానికి ఏ మాత్రం ఇష్టపడటం లేదు.

మనిషి దేవునికి తన జీవితాన్ని ఇవ్వలేకపోవడానికి కారణం ఏమిటంటే తన జీవితానికి ఎంతో విలువ ఇచ్చు కోవడం వల్ల, మనిషి ఈ భూమ్మీద జీవించే జీవితం తనకు ఎంతో ప్రీతిపాత్రంగా ఎంచుకోవడం వల్ల. తనకు సంబం ధించిన అవసరతలన్నీ తానే సంపాదించుకోవాలన్న అపోహతో తన జీవితాన్ని దేవునికి దూరం చేసుకుంటాడు. దేవుడు

మనిషిని సృజించినప్పుడు మనిషికి ఆహారం తప్ప ఇంకేమి సిద్ధపరచలేదు. బట్టలు కాని, ఇల్లు కాని ఏమి ఇవ్వలేదు. అంటే అవేవి మనిషికి అవసరం లేదని అర్థం. ఆహారం కూడా తను కష్టపడి సంపాదించుకోకుండా ఒక పెద్ద తోట నిండా అనేక రకాలైన పండ్లను మనిషికి ఇచ్చాడు. ఇదీ దేవుడు మనిషిని ప్రేమించిన విధం. అయితే మనిషి తనకు అవసరం లేని దానికోసం దేవుని ఆజ్ఞని ధిక్కరించటం వల్ల అనేక కష్టాలపాలయ్యాడు.

సరే, అప్పుడు ఆదాము యొక్క స్థితిని ఇప్పుడు మనం మన జీవితాలకి అన్వయించుకుంటే, ఇప్పుడు కూడా దేవుడు ప్రతి మనిషికి వారి జీవిత కాలానికి అవసరమైన ప్రతీది సిద్ధం చేసే వుంచాడు (దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు. 1కొరింధీ. 2:9).

అయితే ఎవరైతే దేవుని ప్రేమిస్తారో వారు మాత్రమే వాటిని కనుగొనగలరు. అలా దేవుని ప్రేమించే వారికోసమే ఈ సృష్టిమొత్తం చేయబడింది. వారి కోసమే ప్రతిదీ పనిచేస్తుంది. సృష్టిలోని ప్రతి మేలు వారికోసమే జరుగుతుంది (దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నది. రోమా 8:28). దేవుని ప్రేమించనివారు తమ మంచిచెడ్డలు తామే చూసుకుంటూ అనేక కష్టానష్టాలకు గురౌతుంటారు. ఆహారము, వస్త్రాలు, గృహము, ఆస్తిపాస్తులు సంపాదించుకోడానికి జీవితంలోని ప్రతిక్షణాన్ని వినియోగిస్తారు. అందువల్ల దేవుడు మనిషికి ఇచ్చిన సుఖసంతోషాలకు దూరమౌతారు. ఇదంతా మనిషి దేవున్ని నమ్మకపోవడం వల్ల కలిగే అనర్థం. దీనంతటికి మనిషి తానే బాధ్యత వహించాలి. దేవున్ని ఏ మాత్రం నిందించడానికి వీలు లేదు.

ప్రతిరోజూ బైబిల్ చదివినా, ప్రార్థన చేసుకున్నా, ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా చర్చికి వెళ్ళి వాక్యం విన్నా మనుష్యులు దేవున్ని ఎందుకు నమ్మలేకపోతున్నారు?

**సశేషం**

# హతసాక్షులు

**శ్రీమతి ఆలూరు నిర్మలా మ్యాథ్యూస్, ఒంగోలు**

## శిష్యులు

1. యోహాను – మరుగుచున్న నూనెలో వేసినను మరణించ నందున పత్మాసు ద్వీపమునకు ఖైదీగా పంపిరి.

అక్కడ దేవుని దర్శనం పొంది ప్రకటన గ్రంథం వ్రాసి 100వ ఏట మరణించెను.

2. యాకోబు – తల నరికివేయబడి చంపబడెను.
3. పేతురు – తలక్రిందులుగా సిలువ వేయబడి చంపబడెను.
4. అంద్రెయ –'X' ఆకారములో ఉన్న సిలువకు కొట్టిరి. మరణించు వరకు సిలువపై ఉండి ప్రసంగించారు.
5. మత్తయి – కత్తితో నరకబడి చంపబడెను.
6. యాకోబు – రాళ్ళతో కొట్టబడి చంపబడెను.
7. తోమా – శూలములతో పొడవబడి చంపబడెను.
8. బర్తొలొమయి – ఖడ్గము చేత చంపబడెను.
9. లెబ్బయి (తద్దయి) – బాణములు వేసి చంపబడెను.
10. సీమోను – సిలువ వేయబడి చంపబడెను.
11. ఫిలిప్పు – కొరడాలతో కొట్టి సిలువ వేసి చంపబడెను.
12. మత్తీయ – తన నరికి వేయబడి చంపబడెను.

## భక్తులు

1. మార్కు – రోడ్ల వెంట ఈడ్వబడి చంపబడెను.
2. లూకా – ఒలీవ చెట్టుకు ఉరితీయబడి చంపబడెను.
3. స్తెఫను – రాళ్ళతో కొట్టి చంపబడెను.
4. బాప్తీస్మమిచ్చు యోహాను – తల నరికి వేయబడి చంపబడెను.
5. అపో॥ పౌలు – తల నరికి వేయబడి చంపబడెను.
6. బర్నబా – రాళ్ళతో కొట్టి చంపబడెను.

**గమనిక** :- యేసుక్రీస్తు శిష్యులైన యోహాను, యాకోబు సహోదరులు. వీరు జెబెదయి, సలోమి కుమారులు (సలోమి, క్రీస్తు తల్లియైన మరియ సహోదరి.) పేతురు, అంద్రెయ సహోదరులు.

# యేసు ప్రభువు అల్లాతో సమానుడు

గుండాబత్తిని

**ఆకాశములలోను భూమిలోను అతనిదే ప్రభుత్వము గలదు. అతడే బ్రతికించును. మరియు చంపును. మరియు అతడు సర్వము చేయు శక్తి గలగి యున్నాడు.** సుర **57 : 2**

**యేసు ప్రభువు :**

అయితే యేసు వారియొద్దకు వచ్చి – పరలోక మందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది. **మత్తయి 28 : 18**

యేసు ఈ మాటలు చెప్పి ఆకాశమువైపు కన్నులెత్తి ఇట్లనెను – తండ్రీ! నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన నిత్యజీవము అనుగ్రహించునట్లు సర్వశరీరుల మీదను ఆయనకు అధికారమిచ్చితివి.

**యోహాను 17: 1,2**

ఆయన (యేసు) అన్నిటికంటే ముందుగా ఉన్నవాడు. ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు.

**కొలస్సి 1 : 17**

ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తము నకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను. ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తిమంతము నైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించును... **హెబ్రీ 1 : 2,3**

రోగముల మీద యేసు ప్రభువుకున్న అధికారము

ఆయన (యేసు) వారితో కూడ దిగివచ్చి మైదాన మందు నిలిచినప్పుడు ఆయన శిష్యుల గొప్ప సమూహము ను, ఆయన బోధ వినుటకును తమ రోగములను కుదుర్చు కొనుటకును యూదయ దేశ మంతటి నుండియు, యెరూషలేము నుండియు, తూరు సీదోను పట్టణముల సముద్రతీరముల నుండియు వచ్చిన బహు జనసమూహము ను, అపవిత్రాత్మల చేత బాధింపబడిన వారును వచ్చి స్వస్థత నొందిరి. ప్రభావము ఆయనలో నుండి బయలుదేరి అందరిని స్వస్థపరచుచుండెను. గనుక జనసమూహ మంతయు ఆయన ముట్టవలెనని యత్నము చేసెను.

**లూకా 6 : 17 – 19**

**ప్రకృతి మీద యేసు ప్రభువుకున్న అధికారము :**

ఆ దినమే సాయంకాలమైనప్పుడు ఆయన (యేసు) – అద్దరికి పోవుదమని వారితో చెప్పగా, వారు జనులను పంపివేసి, ఆయనను ఉన్నపాటున చిన్నదోనెలో తీసుకొని పోయిరి. ఆయన వెంబడి మరికొన్ని దోనెలు వచ్చెను. అప్పుడు పెద్ద తుఫాను రేగి ఆయన ఉన్న దోనె మీద అలలు కొట్టినందున దోనె నిండిపోయెను. ఆయన దోనె అమరమున తలగడ మీద (తలవాల్చుకొని) నిద్రించుచుండెను. వారు ఆయనను లేపి – బోధకుడా! మేము నశించిపోవు చున్నాము. నీకు చింతలేదా? అని ఆయనతో అనిరి. అందుకాయన లేచి గాలిని గద్దించి – నిశ్శబ్దమై ఊరకుండు మని సముద్రముతో చెప్పగా, గాలి అణగి మిక్కిలి నిమ్మళ మాయెను. అప్పుడాయన మీరెందుకు భయపడుచున్నారు? మీరింకను నమ్మికలేక యున్నారా? అని వారితో చెప్పెను. వారు మిక్కిలి భయపడి – ఈయన ఎవరో? గాలియు సముద్రమును ఈయనకు లోబడుచున్నవని యొకనితో ఒకడు చెప్పుకొనిరి. **మార్కు 4 : 35 – 41**

**దెయ్యములపై యేసు ప్రభువుకున్న అధికారము :**

అందరును విస్మయమొంది – ఇదేమిటో? ఇది క్రొత్త బోధగా ఉన్నదే; ఈయన (యేసు) అధికారముతో అపవిత్రాత్మలకును ఆజ్ఞాపింపగా అవి ఆయనకు లోబడు చున్నవని యొకనితో ఒకడు చెప్పుకొనిరి. **మార్కు 1 : 27**

**యేసుప్రభువు కలిగియున్న అద్భుతశక్తి :**

విశ్రాంతి దినము వచ్చినప్పుడు ఆయన సమాజ మందిరములో బోధింపనారంభించెను. అనేకులు ఆయన బోధ విని, ఆశ్చర్యపడి – ఈ సంగతులు ఇతనికి ఎక్కడ నుండి వచ్చెను? ఇతనికియ్యబడిన ఈ జ్ఞానమెట్టిది? ఇతని

చేతులవలన ఇట్టి అద్భుతములు చేయబడుచున్నవి? ఇదేమి? **మార్కు 6 : 2,3**

యేసు ఈ మాటలు చెప్పి ముగించినపుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలెకాక అధికారము గల వాని వలె వారికి బోధించెను. **మత్తయి 7 : 28,29**

ఆయన శాస్త్రులవలె కాక అధికారము గల వాని వలె వారికి బోధించెను గనుక వారు ఆయన బోధకు ఆశ్చర్యపడిరి. **మార్కు 1 : 22**

అందుకందరు విస్మయమొంది - ఇది ఎట్టి మాట? ఈయన (యేసు) అధికారముతోను, బలముతోను అపవిత్రాత్మలకు ఆజ్ఞాపింపగానే అవి వదలిపోవుచున్నవని యొకనితోనొకడు చెప్పుకొనిరి. **లూకా 4 : 36**

## 3. పరిశుద్ధత

**అల్లా :**

ఆకాశములలోను, భూమిలోను ఉన్న సమస్తము, ప్రభువును పరమ పవిత్రుడును సర్వశక్తుడును వివేచనా పరుడును అగు దేవుని పవిత్రతను కొనియాడుచున్నది.

**సుర 62 : 1**

**యేసుప్రభువు :**

"నేను నీకు పవిత్రుడైన పుత్రునొసంగుటకై నీ ప్రభువు నుండి పంపబడిన దూతను మాత్రమే" అని దేవదూత పలికెను. **సుర 19 : 19**

పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపుల లో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును, ఆకాశమండ లముకంటే మిక్కిలి హెచ్చయినవాడునైన ఇట్టి ప్రధాన యాజకుడును (యేసు) మనకు సరిపోయినవాడు.

**హెబ్రీ 7 : 26**

## 4. సృజనాశక్తి

**అల్లా :**

మునుపు మానవుడు ఏమియు లేనపుడు మేము వానిని సృష్టించిన విషయము వానికి జ్ఞప్తికి లేదా!

**సుర 19 : 67**

**యేసుప్రభువు :**

అపుడు "ఓ మర్యము కుమారుడగు ఈసా! అపుడు నీవు మట్టితో పక్షుల రూపమును నా సెలవుచే చేసి యూది నపుడు నా యాజ్ఞచే అవి ఎగురు పక్షులగుచుండెను.

**సుర 5 : 110**

సమస్తమును ఆయన (యేసు) మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు.

**యోహాను 1 : 1 -3**

ఏలయనగా ఆకాశమందున్నవియు భూమి యందున్నవియు, దృశ్యమైనవి గాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయన (యేసు) యందు సృజింపబడెను. సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను. ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు. ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు.

**కొలస్సీ 1 : 15 - 17**

## 5. సర్వవ్యాప్తిత్వము

**అల్లా :**

తూర్పు పడమరలు దేవునివే. కావున మీరు ఏ వైపునకు ముఖము త్రిప్పినా నచ్చట దేవుని సముఖమున్నది. నిశ్చయముగా దేవుడు అమితముగా నను(గహించువాడు, సర్వము తెలిసినవాడు. **సుర 2 : 115**

**యేసుప్రభువు :**

ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని (యేసు) చెప్పెను. **మత్తయి 18 : 20**

ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని (యేసు) వారితో చెప్పెను.

**మత్తయి 28 : 20**

**(సశేషం)**

# ఫాదర్ హయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

వారందరు కలసి హయ్యరు గారిని వారి సినదు నకు అధ్యక్షునిగా ఎన్నుకొనిరి. ఎంతటి గౌరవము! ఆయన అట్టి అరుదైన గౌరవమునకు పాత్రుడనుటలో అతిశయోక్తి ఏ మాత్రము లేదు.

హయ్యరు ఇతర సంఘములతో కలసి సువార్తను ప్రకటించాడు. గుడులను కట్టించినాడు, స్వదేశములో సువార్త ఉద్యమాన్ని వృద్ధిపరచినాడు. కానీ వేరే సంఘస్థులు లూథరన్ సంఘస్థులను దొంగిలించుట హయ్యరుకు సహింపరాని విషయము. 1862లో తన సంఘమునకు ఒక ఫాదరుగారిని నియమించినాడు. సేవలో దేవుని పిలుపు కొరకు కనిపెట్టు కొని వేచియున్న తాను మాత్రము పర్యటించు మిషనరీగా నియమింపబడెను. పర్యటనలో ఎన్ని కష్టముల నెదుర్కొ న్నాడో కదా!

ఎడారులలో ప్రయాణము, రెడ్ ఇండియన్ల భయము, ఎముకలు కొరికే చలి, మంచుతో గడ్డ కట్టిన నదులు. ఒకసారి ఆయన బండి మంచులో కూరుకు పోయినది. అయితే దేవుని కృపవలన అతనికెట్టి ప్రమాదము సంభవించలేదు. బండిని బయటకులాగి నడిపించ సాగినాడు. బండి చక్రము కొద్దిగా విరిగినది. నడక కష్టము గా ఉన్నది. ఆశ్చర్యకరంగా ఒక వడ్రంగి అదే దారిన ప్రయాణిస్తూ, హయ్యరు గారి అవస్థకు జాలిపడి, విరిగిన బండి చక్రమును బాగుచేశాడు. దేవునికి స్తోత్రము. ఆహా! ఆయన కార్యములెంత గంభీరములు. 'దేవుడు తన్ను ప్రేమించు వారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు. చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు' (1కొరింథి 2 : 9)

ఎవరికైనా సొంతఇల్లు ఉండాలనే ఆశ ఉంటుంది. హయ్యరు గారికి అట్టి తలంపు తన 70వ ఏట (1863)న కలిగినది. తన జీవితములోని చివరిభాగమును తన సొంత ఇంటిలో ప్రశాంతముగా గడుపవలెనను కోరిక కలిగినది. అనుకున్నదే తడవుగా సోమర్‌సెట్ పట్టణములో లారెల్ కొండ దిగువను పెద్ద స్థలమును కొని, ఐదుగదులు కలిగిన ఒక ఇల్లు కట్టించుకున్నాడు. ఆ ఇంటికి ఆకాశపు నీలిరంగు వేయించినాడు. ఆ రంగు హయ్యరునకెంతో ఇష్టము. మంచి మంచి పూలు, పండ్ల చెట్లు పెంచాడు. 'నా కొరకు ఇండ్లు కట్టించుకొంటిని, ద్రాక్ష తోటలను నాటించుకొంటిని. నా కొరకు తోటలను శృంగార వనములను వేయించుకొని వాటిలో సకల విధములైన ఫల వృక్షములను నాటించితిని" (ప్రసంగి 2 : 4 - 6). చిన్న జంతు ప్రదర్శనశాల కూడ నిర్మించుకొనినాడు. అందముగాను, ఆకర్షణీయముగా నున్న తన ఇంటికి తన కుమార్తె హెన్రిటాను, ఆమె బిడ్డలను ఆహ్వానించినాడు. చాలాకాలము తర్వాత వారందరు కలుసుకొనుట ఉభయులకు ఎంతో సంతోషమును కలిగించి నది. తన సువార్త సేవను గూర్చిన విషయములు, భారత దేశము, అందునా ఆంధ్రదేశములోని వింతలు, విశేషములు ఎంతో వింతగా వర్ణించి చెప్పినాడు. జర్మనీ సంఘముల లోను, ఇతర సంఘములలోను బోధించిన విషయములను చెప్పి వారిని ఉత్తేజపరచినాడు. లూథరన్ సినదులను, సంఘములను సమైఖ్యపరచినాడు, ఉజ్జీవింపజేశాడు. తనకున్న కొద్ది సంపాదనలోనే పొదుపుగా జీవించుచు, కొంతధనమును నిల్వచేశాడు. ఆ ధనముతో కొన్ని దేవాలయ ములను కట్టించినాడు. కొంతడబ్బును అప్పుగా కూడ ఇచ్చినాడు. ఒక వైపున తాను సేవచేస్తూ, మరియొక వైపున మరికొందరి చేత కూడా చక్కని సేవ చేయించినాడు. పెంకిగాను, తగాదాకారులుగాను ఉండే పాస్టర్లను గద్దించి, బుద్ధిచెప్పి 'భళా మంచి దాసుడా' (మత్త 25 : 21) అను స్థితికి తీసుకొని వచ్చినాడు. కనుకనే ఆయన 'జ్యోతి' వలె ప్రకాశించినాడు. (దాని 12 : 3)

సిడ్నీ అను తన మనుమరాలు విద్యలో కొంచెము వెనుకబడి ఉంది. అమెరికాలో ఉన్నత విద్య చాలా వ్యయము తో కూడిన విషయము. కనుక ఆమెను జర్మనీ తీసుకొని వెళ్ళి, అక్కడే చదివించాలని తలంచినాడు. అందుకొరకు

సుమారు 4 లేక 5 సంవత్సరములు జర్మనీలోనే ఉండి పోవాలని కూడా తలంచినాడు. మనుమరాలిని తీసుకొని జర్మనీలోని హెల్మ్‌స్టెడ్ పట్టణానికి చేరి, అక్కడ సాలునకు 123 డాలర్ల అద్దెతో ఒక ఇల్లు తీసుకున్నాడు. కొన్ని దినములైనా గడువక ముందే పెన్సిల్వేనియా సినడు వారు రాజమండ్రిలోని లూథరన్ సంఘమును చర్చి మిషనరీ సొసైటీ (సి.యం.యస్.) వారికి బదిలీ చేశారని గ్రానింగ్ గారి ద్వారా విని ఖిన్నుడైనాడు. మనుమరాలని తన బంధువులకు అప్పగించి వెంటనే డెన్మార్కు వెళ్ళినాడు. మిషనరీ గ్రానింగ్ గారిని కలుసుకొనినాడు. ఆయనకు పరిస్థితులన్నీ వివరించి, తన వద్ద మిషనరీలుగా శిక్షణ పొందుచున్న క్రిస్టియన్ ఫ్రెడరిక్, జోహాన్ బెక్కర్ హాన్స్ క్రిష్టియన్‌ష్మిట్ గార్లను ఆంధ్రకు పంపించుటకు అంగీకరింప చేశాడు. వారిని తీసుకొని అమెరికా చేరినాడు. అదే సమయమునకు రీడింగ్ పట్టణములోని ట్రినిటీ దేవాలయములో పెన్సిల్వేనియా మినిస్టీరియం వారి వార్షిక మహాసభ (మే 23, 1869) జరుగుచున్నది. హయ్యరు ఆ వార్షిక మహాసభలో ప్రవేశించి, వారికి ఆశ్చర్యమును కలిగించినాడు. అంతేకాదు, రాజమండ్రి సంఘమును చర్చి మిషనరీ సొసైటీ వారికి బదిలీ చేయుట భావ్యము కాదని వాదించి వెంటనే అక్కడికి మిషనరీలను పంపించవలయుననియు వారిని హెచ్చరించినాడు. మన ఒప్పందమును తప్పుతున్నామని, ఇది సంఘమును నాశనము చేయుటయే కాగలదని సవినయముగా విన్నవించాడు. ఒక వేళ ఇండియా వెళ్ళుటకు ఎవరూ ఇష్టపడనిచో 77 సంవత్సరాల వృద్ధుడైన తానే ఇండియా వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నానని ప్రకటించినాడు. 'ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను' (లూకా 4 : 18) 12,000 మైళ్ళ దూరమున గల ఇండియా వెళ్ళుటకు యువకులు సాహసించకపోయినచో వృద్ధుడైన తానే వెళ్ళి అక్కడ సువార్త పరిచర్యను పునఃనిర్మాణము చేయుటకు తన సంసిద్ధతను వ్యక్తపరచెను. హయ్యరు గారి ధృడ నిశ్చయానికి సభ్యులందరు విస్మయమొందిరి. తాను ఆదివారము రోజున ఐదుసార్లు అలసట లేకుండ ప్రసంగించ గలనని గంటాపథంగా చెప్పినాడు. కనుక హయ్యరు గారు బెక్కర్ గారిని తన వెంట బెట్టుకొని 1869 డిసెంబర్ 1న రాజమండ్రి చేరినాడు. న్యూయార్కు నుండి రాజమండ్రి చేరుటకు మూడు నెలల సమయము పట్టినది. వారిని దర్శించి, సేవచేయుటకు అనుకొనని రీతిగా వచ్చిన గతములోని మిషనరీని చూచి స్థానిక క్రైస్తవులెంతగానో సంతోషించిరి.

**8. ఇండియాకు మూడవ సారి ప్రయాణము (1869)**

హయ్యరు గారు అమెరికా నుండి జర్మనీ తిరిగి వెళ్ళి తన సోదరుడగు ప్రిసోసిటస్ హయ్యరును, గ్రానింగ్ గార్లను, తన మనుమరాలిని దర్శించినాడు. జర్మనీ నుండి ప్రయాణించి, 23 – 10 – 1869న బొంబాయి పట్టణము చేరినాడు. అక్కడ నుండి అనేక కష్టములతో కూడిన ప్రయాణము గావించి నవంబరు 16, 1869న గురజాల చేరాడు. 77 సంవత్సరముల వృద్ధుడు ఎన్నో కష్టముల కోర్చి ప్రయాణము సాగించినాడు. 'నీ ఇంటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించుచున్నదంటే (కీర్త 69 : 9) ఇదియే కదా! కార్యసాధకుడైన హయ్యరు కష్టములను లెక్కచేయలేదు. 1853లో పల్నాడులో సేవచేసిన హయ్యరు 16 సంవత్సరాల అనంతరము అనగా 1869న పల్నాడును తిరిగి మూడవ సారి దర్శించినాడు. గతంలో తాను పల్నాడులో కట్టించిన బంగళా ఖాళీగా వుండుటచే దానిలో బసచేశాడు. ఆయన వచ్చు నాటికి క్రైస్తవుల సంఖ్య పెరిగి 600 అయినది. 'అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి' (అపో.కా. 2:41). ఆయన శిష్యులు, గ్రామపెద్దలు వచ్చి ఆయనను దర్శించుకుంటున్నారు. చుట్టుప్రక్కల గ్రామముల లోని క్రైస్తవులు వచ్చి ఆయన పాదముల ముందు సాగిలపడి వారి భక్తిని, సంతోషమును వెలిబుచ్చుకున్నారు. ఇది ఉన్నత కులస్థులలో ఈర్ష్య పుట్టించినది. కేటికిస్టు కెల్లీ గారు వచ్చి హయ్యరు గారికి స్వాగతము పలికారు. ఆ ప్రాంతములో తాను చేయుచున్నసేవను గురించి వివరించారు. అనంతరం ఆయనను అడిగొప్పుల, పోలేపల్లి, వెల్దుర్తి గ్రామములకు తీసుకొని 00000ర్యావెళ్ళినాడు. ఆ గ్రామములలో ఆరాధనలు జరిపించినారు. **(సశేషం)**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"**T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,

GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318,

గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)

నారాచంద్రబాబునాయుడు కాలనీ

విజయవాడ-520010

(ఫోన్:9849819094)

*For your*

**VIDEO & AUDIO NEEDS VISIT JAKIE DIGITALS, VIJAYAWADA-520010**


# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తీకుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తీకులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**



క్విజ్ **మార్చి నెల ప్రశ్నలు** 72

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

## పరమగీతము

*1.* **ఖడ్గమును ధరించుటకు కారణమేమి? పౌలు ఎఫెసు సంఘముతో చెప్పిన మాట గుర్తుందా?**

**2. సుందరమైనది స్త్రీ యా? పట్టణమా? కుమారులు లేని మనష్షే గోత్రికుని సంతానమును జ్ఞప్తికి తెచ్చెనా?**

ఫిబ్రవరి నెల ప్రశ్నలకు జవాబులు:

**1. ఫేర్ అండ్ లవ్లీ కాకుండా ముఖమును కాంతివంతంగా చేసేది ఏమిటని ప్రసంగి తెలియజేశారు?**
జవాబు : జ్ఞానము (ప్రసంగి **8:1**)

**2. తినుటకోసము లేక తిండిపోతులకు అధికారము ఇచ్చుట చెడ్డదని జ్ఞానియైన సొలోమోను ఎక్కడ చెప్పారు?**
జవాబు: (ప్రసంగి **10:6**)

**3.** ప్రసంగి పుస్తకములో వేదాంతమో వైరాగ్యమో, తర్కమో, వైజ్ఞానమో, వితండమో ఉన్నదనిపించును. కానీ ఆ జ్ఞాని చెప్పిన ముగింపు లేక పరమార్థమేమి?
జవాబు : (ప్రసంగి **12 : 13**)

జవాబులు ప్రతి నెల **15** తేది లోపల మాకు చేరవలయును.

జవాబులు ప్రయత్నించిన వారు :
శ్రీమతి బి. ఆనిమేరి ( హైదరాబాదు)
శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (నరసరావుపేట)
శ్రీమతి పి.యమ్. సుశీల రాజారావు (నరసరావు పేట)
శ్రీమతి సి.హెచ్. సంపూర్ణ సాల్మన్ (నరసరావు పేట)
శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)
శ్రీ పల్వాయ్ ధర్మేష్ (కె.సముద్రం)
కుమారి ప్రవీణ (చెన్నై)

## ఈ నెల పోషకులు :

**జనవరి 25 నుండి ఫిబ్రవరి 22, 2011 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 2000 |
| శ్రీమతి జక్కం వజ్రలీల | హైదరాబాదు | 2000 |
| శ్రీ మల్లెల కుమార్ | బాపట్ల | 1500 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 1000 |
| శ్రీమతి ఎ. రత్నకుమారి | ఇబ్రహీంపట్నం | 1000 |
| కుమారి జయశీలిని | హైదరాబాదు | 1000 |
| డా॥పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ జడ్.సి.దేవదానము | కర్నూలు | 1000 |
| శ్రీ కె. దేవసహాయం | మార్కాపురం | 900 |
| శ్రీ సి.హెచ్.సాల్మన్ రాజు | నర్సారావుపేట | 500 |
| శ్రీ హ్యారీ బెన్నిసన్ | బెంగుళూరు | 500 |
| అపో.బి.వి.ఎబినైజరు | హైదరాబాదు | 500 |
| శ్రీమతి జి.అన్నమ్మ డానియేలు | నరసారావుపేట | 350 |
| శ్రీ కటివరం ప్రకాశ్ | నర్సారావుపేట | 300 |
| శ్రీమతి సి.హెచ్. కనికరమ్మ | కంకిపాడు | 300 |
| శ్రీ విశ్వేశ్వరరావు | నరసారావుపేట | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| రెవ. మద్దులూరి బోయజు | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు శేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యమ్మ | ఒంగోలు | 200 |
| శ్రీమతి గ్రేస్ ముర్రే | పామూరు | 200 |
| రెవ. పంతగాని సాల్మన్‌రాజు | ఏలూరు | 200 |
| శ్రీమతి దార్ల సూర్యకుమారి | మదనపల్లి | 200 |
| శ్రీ ప్రియ | తిరుపతి | 200 |

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 17

మొట్టమొదట్లో పదిహేను నిమిషాలు ఇంటర్వ్యూకి ఒప్పుకొని ఓ గంట సేపు మాట్లాడి వెయ్యి రూపాయలు బహుమానంగా ఇచ్చి పంపించిన శాంతవర్ధన్‌గారు అతి కష్టం మీద తన సాక్ష్యమును 'హన్నాకృప'లో ప్రచురించటానికి ఒప్పుకున్నారు. అందువలన ప్రతినెల ఏదో ఒక సమయంలో గుంటూరు వెళ్ళి సాక్ష్యము వ్రాసుకోవటం జరుగుతుండేది.

ప్రతి సోమవారం టి.వి.లో వారి వాక్యము వస్తుండేది. ఆ సరళిలో రెండు వారాలు వరుసగా కడప వాస్తవ్యులు బ్రదర్ మూర్తోటి మైకెల్ విజయకుమార్‌గారి సాక్ష్యము సి.డి.ద్వారా టి.వి.లో ప్రచురించారు. ఆ వారం గుంటూరులోని శాంతవర్ధన్ గారు తన సాక్ష్యమును చెబుతుంటే సామ్యేలు వ్రాసుకుంటున్నారు. ఆయన సాక్ష్యము చెప్పటం ఆపి సెల్ తీసుకొని ఎవరితోనో మాట్లాడి – మీరు కడపవెళ్ళి విజయకుమార్ గారి సాక్ష్యము వ్రాసుకుంటారా? అని అడిగారు. విజయ్‌కుమార్‌గారు వై.యస్ రాజశేఖర్‌గారి మేనల్లుడు. ఆయన అన్నగారు డా॥ వినయ్‌కుమార్ గారు హైదరాబాద్ అపోలోలో ఇ.యన్.టి. వైద్యునిగా పనిచేస్తు న్నారు.

రాత్రి 10 గంటలకు ఒంగోలులో కడప బస్సు ఎక్కి 4.30 గంటలకు కడపలోని వారి ఇంటి ముందు ఆటో అతను సామ్యేలును వదిలి వెళ్ళిపోయాడు. ఇంకా తెల్లవారలేదు. వీధి నిర్మానుష్యముగా నున్నది. ఎత్తైన 3 అంతస్థుల బంగ్లా, పెద్ద ఇనుపగేటు, ఉంది. కొంచెంసేపు అలా నిలబడ్డాను.

ఎక్కడో సామ్యేలుకు దగ్గరలో బంగ్లాలో నుంచి ఒక వృద్ధురాలి ప్రార్ధన వినిపిస్తుంది. ఆ ప్రార్ధనలో ఆమె యేసు ప్రభువుకు ఎంత చేరువలో ఉందో అర్ధం అవుతుంది. 10 నిమిషాలు ఆమె ప్రార్ధన వింటు గేటు వద్ద నిలుచున్నాడు. ఆ వృద్ధురాలు ప్రార్ధన ఆపి ఎవరండి అక్కడ? అని సామ్యేలును అడిగింది. ఒంగోలు నుంచి పాస్టరుగారిని అన్నాడు. ఆమె నమస్కారం చెప్పి లోనికి రండి అంది. సామ్యేలు తాళం అన్నాడు. తాళం వేయలేదు, రండి అంది. కుక్కలు ఉన్నాయా? అన్నాడు. ఉన్నాయి, భయంలేదు. యేసయ్య ఉన్నాడు రండి అంది. సామ్యేలు వెళ్ళి ఆమె ప్రక్కన నేల మీద కూర్చున్నాడు.

ఆమె 40 కేజీల బరువు వుండే బహు కడు వృద్ధురాలు. మైఖేల్ బాబుతో గత 40 సం॥రాలుగా ఆమెకు ఆమె బిడ్డలకు ఆమె మనుమలకు ఉన్న పరిచయం – ఆయన ఆత్మీయ స్థితి చెబుతూనే ఉంది.

5.15 నిమిషాలకు ఇంట్లోనుండి దానియేలు అనబడే లేత యవ్వనస్థుడు వచ్చి సామ్యేలును పరామర్శించి విశ్రాంతికై అన్ని వసతలు ఉన్న ఒక గదిలో సామ్యేలును చేర్చి విశ్రాంతి తీసుకోమని వెళ్ళిపోయాడు.

8గంటలకు సామ్యేలు నిద్రలేచే సరికి మైకెల్ బాబు సామ్యేలు కొరకు ఆ ఇంటిలోనే నిర్మించబడిన ఒక సుందరమైన ఆలయంలో ఉన్నారు. సామ్యేలును చూసి ఎంతో కాలంగా ఎరిగి ఉన్న మిత్రుని వలె మాట్లాడారు.

ఆ భవనంలో ఉన్న అన్ని గదులలో అలంకరణ ఏమియు చేయబడలేదు. ప్రతి గదిలోను ఆరాధనకు అవసరమయ్యే వాయిద్యములు ప్రతి అరలోను నిండుగా దైవగ్రంధాలు ఉన్నాయి.

సామ్యేలు వారితో మాట్లాడిన 6 గంటలలో ఆంధ్రప్రదేశ్ అంతటి నుండి ఆయన సాక్ష్యము వినిపించుటకై వారిని వివిధ గ్రామాల పట్టణాలనుండి ఆహ్వానిస్తూ వచ్చిన ఫోన్లు ప్రభుని మహిమ పరచునవిగా ఉన్నాయి. వారి సాక్ష్యము ఆయన ప్రారంభించి టూకీగా చెప్పి ముగించి, యేదుగురి సందింటి వెంకటరెడ్డిగారి సాక్ష్యముతో మీరు ప్రారంభించండి. ఇప్పటికి దాదాపు 300 మంది ఆయనలో నుండి వచ్చిన వారు ప్రభువు మహిమార్ధమై మన మధ్యలో ఉన్నారు అని, దేవుడు తన బిడ్డలను ఏవిధంగా ఆశీర్వదిస్తాడో పాఠకులకు తెలియజేయండి అన్నారు. సామ్యేలు ఊహించని ఈ గొప్ప ఆశీర్వాదమునకై దేవుని స్తుతించి ఆ రాత్రి ఒంగోలు వచ్చాడు.

ప్రభువు యేదుగురి సందింటి వెంకటరెడ్డి కుటుంబంలో

కొందరిని దైవసేవకులు గాను, కొందరిని ఈ రాష్ట్ర పరిపా లనలో ప్రముఖులు గాను ఆశీర్వదించాడు. వెంకటరెడ్డిగారి నాల్గోకుమారుడు రాజారెడ్డిగారి కుమారుడు మన ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డి. ఆయన తమ్ముడు పులివెందుల యమ్.యల్.ఏ.గా ఉండిరి. రాజశేఖరరెడ్డిగారి ఒక తమ్ముడు కడప పార్లమెంట్ సభ్యుడైన వివేకానందరెడ్డి గారు. ఈ విధంగా చెబుతుపోతే ముగించటం కష్టం.

తర్వాతి కాలంలో మైకెల్ బాబుగారి సాక్ష్యం హన్నాకృప లో ప్రచురించారు.

భారతదేశంలో ఏ మతమయినా పర్వాలేదు. ఆ మతం నిదానంగా హిందూ మతంలో ఓ భాగము అయిపోతుంది. చివరికి ఆర్య సమాజ స్థాపకుడైన గుజరాత్ వాసియైనను ఆయన విగ్రహారాధనకు వ్యతిరేకినని ఒప్పుకున్నారు. గాంధీగారి స్వీయచరిత్రలో ఆయన క్రైస్తవ మతంలో ఉన్న ముఖ్యాంశాలను తన పుస్తకములో అధ్యాయములుగా పెట్టుకొని (గోధుమల మధ్య గురుగులు) తర్వాత ఆయన బాప్తీస్మము తీసుకోవటానికి ప్రయాణమయిన విషయం వరకు క్రీస్తును వెంబడించినా (బాప్తీస్మం తీసుకో లేదు) సత్యము మీద నా పరిశోధనలు అని తన స్వీయ చరిత్ర కు పేరు పెట్టుకొనినా (సత్యం అంటే నేనే మార్గం, సత్యం, జీవం అనిన వాని మీద పరిశోధనలు) అని అంటే ఒప్పు కుంటాం. కానీ 'క్రైస్తవుడిని' అని అంటే ఒప్పుకోరు. క్రైస్తవ మతం తప్పితే అన్ని మతాలు – ప్రాంతీయాలకు గానీ, ఖండాంతరాలకు గానీ సంబంధించినవే! క్రీస్తు ఒకడే ఈ భూమి మీద పది మందిలో నిలబడి 'నాలో పాపమున్నదని మీలో ఎవరు స్థాపిస్తారు?" అని సవాలు చేసిన వాడెవరు వాడు.

ఇదంతా ఎందుకు వ్రాయవలసి వచ్చిందంటే హన్నాకృప లో వై.యస్. అంటే యేదుగురు సందింటి అని అర్ధము చెప్పేంత వరకు ఈ ప్రాంతంలో బడా రాజకీయ నాయకులు కూడా యస్. అంటే సామ్యేల్ అనో, సంసోన్ అనో అనుకున్నారు.

మనకు అందనిది 'పుల్లన' అలానే క్రైస్తవ్యం అంత ఈజీగా అందుబాటులో ఉండదు.

మైకెల్ బాబు గారు వారి తాత వెంకట రెడ్డిగారి సాక్ష్యము పుస్తకము సామ్యేలుకి ఇచ్చాడు. దానిని హన్నాకృపలో సీరియల్‌గా రెండుసార్లు వేశారు. యేదుగురు సందింటి (వారి పూర్వీ కులు ఓ సందులో ఉన్న ఇంటిలో నివశించారు అట) వెంకట రెడ్డి గారి సాక్ష్యము అమోఘము.

ఆయన (దేవుని) నీతి వారికి పిల్లపిల్ల తరముల నిలుచును అనే బైబిలు మాట నెరవేర్పు, పరలోకములో మీ కొరకు ధనము (దీవెన) కూర్చుకొనమని యేసుప్రభువు చెప్పినట్లుగా వెంకటరెడ్డి గారు ఈ లోకములో యేసు నామము భరించి పడిన శ్రమలకు ఆయన దాచిన దీవెన ఇప్పుడు ఆయన 10 మంది సంతానము, వారి సంతానము, వారి వారి సంతానము అనుభవిస్తున్నారు. కొందరు దారి తప్పి అడ్డదారిలో ఇంకా ఇంకా ఎక్కువ సంపాదించాలను కొనిన వారు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు మనశ్శాంతి లేకుండా జీవిస్తున్నారు.

వెంకటరెడ్డిగారి సంతానంలో ప్రభుదాసు రెడ్డిగారు నిక్కచ్చి అయిన విశ్వాసి. అయినా క్రైస్తవ మత ఛాందస్సుల సంకెళ్ళలో బాగా అల్లాడాడు. హన్నాకృపకు తన సాక్ష్యాన్ని ఇస్తానని పిలిస్తే సామ్యేలు సంధ్యాల వెళ్ళాడు. తర్వాత నెల్లూరు మిషనరీ కాంపౌండుకు రమ్మంటే సామ్యేలు నెల్లూరు వెళ్ళారు. కాని ఆ ఇనుప పంజరంలో గిజగిజ కొట్టు కుంటున్న ప్రభుదాసుగారిని చూసి సామ్యేలు చింతించాడు. ఎవరికి ఇష్టమైన పంజరములో వారు ఇరుక్కోవచ్చు కదా! కీ.శే. వెంకటరెడ్డిగారు తన పేరును సత్యానందం అని మార్చు కున్నారు. ఈ విషయం అందరికి తెలిసినా మరుగున పెట్టారో లేక మరుగుపడి పోయిందో తెలియదు. ఆ పేరు పెట్టుకోవటానికి అప్పటికి ఇప్పటికి యదార్థవాది అయిన సౌమ్యుడు డా॥పురుషోత్తమ రెడ్డి గారు మాత్రమే! తన జ్యేష్టకుమారునికి సత్యానందం అని పెట్టుకున్నారు. ఆయనకి నలుగురు కుమారులు. తన కుమారు లందరికి సత్యానందం అని చివరిలో తగిలించారు.

తర్వాతి కాలంలో హన్నాకృపలో డా॥ పురుషోత్తమ రెడ్డిగారు పేట్రన్‌గా మారారు. హన్నాకృప పత్రికకు(విశేషంగా) ప్రాముఖ్యమైన వారిగా మారారు.

# ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యాలు

**శ్రీమతి రత్నకుమారి హనోకు - ఇబ్రహీం పట్నం, కరీంనగర్ డిస్ట్రిక్ట్**

పరిస్థితులు నాకు అనుకూలించని సమయం, నా అనేవారు నాకు సహకరించని తరుణంలో పేతురు యేసు వైపు చూస్తు నీళ్ళపై నడచిన ఘట్టాన్ని పదే పదే జ్ఞాపకం చేసుకుంటూ ప్రభువుపై నా దృష్టి లోకం వైపు మళ్ళించ కుండా యేసు వైపు చూస్తు ముందుకు సాగిపోయాను. జయశీలుడైన యేసు విజయపథము పై నన్ను నడిపించాడు. నేను ఇప్పటివరకు ప్రభువులో అన్ని విషయాల్లో జయాన్ని అనుభవించాను.

లూకా 5 : 7 వరకు చదివినట్లయితే యేసయ్య పేతురుదైన దోనెను తన సేవ నిమిత్తం వాడుకొని, పేతురు రాత్రంతా కష్టపడినా దొరకని గొప్ప చేపలను ప్రభువు ఇచ్చాడు. ఈ సంఘటన నాకు గొప్ప ఆదరణ ఇచ్చినది. ఎందుకంటే యేసయ్య కట్టించిన ఇల్లు ఆయన సేవకై వాడబడుచున్నది. ఆదివారము సండేస్కూల్ 9 నుండి 10 గంII వరకు, పెద్దవాళ్ళ ఆరాధన 10 నుండి 1 గంట వరకు, ఆదివారము నుండి ప్రతిరోజు రాత్రి 7:30 నుండి 9:30 ని॥ల వరకు ఒకే రూములో పురుషులకు నా భర్త, వేరొక రూములో స్త్రీలకు నేను వాక్య పరిచర్య చేస్తున్నాము. ఇది మా ధన్యతగా భావిస్తున్నాము.

అప్పుల విషయం లూకా 5 :7 నా కెంతో ఆదరణ. పేతురు పడవను వాడుకున్న ప్రభువు నేను ఈ ఇంటి కొరకు కలిగియున్న అప్పులు ఖచ్చితంగా తీరుస్తాడు. ఆయన నాకు అన్యాయం చేయరు. సింహపు పిల్లలు లేమిగలవై ఆకలి గొనును. యెహోవాను ఆశ్రయించు వానికి ఏ మేలు కొదువై యుండదు.

అనేకమంది ఆత్మీయంగా నడిపించబడుటకును, అనారోగ్యంతో బాధపడుచున్నవారును ప్రార్థనకు వస్తారు. అందులో గంగారెడ్డి, సుమ అనే దంపతులకు ఇద్దరు సంతానం కలిగినారు. ముందు ఆడపిల్ల. మాటలు రాలేదు. శారీరకంగా బలహీనురాలు. తరువాత మగపిల్లవాడు పుట్టాడు. పుట్టగానే బలహీనంగాను మగసంతానమో, ఆడ సంతానమో తెలియనట్లు జన్మించాడు. ఒకటిన్నర సంవత్సరం వచ్చినా 3నెలల బాబుగా ఉన్నాడు. కళ్ళు నిలుపలేదు. పళ్ళు రాలేదు. ముసలి చర్మం గానే ఉండేది.

ఒకరోజు పిల్లల్ని తీసుకొని ఏడ్చుకుంటూ మనో దుఃఖంతో తల్లి విలవిలలాడుతూ వచ్చింది. ఆ బాబును చూస్తే ఎవరికైనా బ్రతకడు అనేలా ఉన్నాడు.

మేము ఆ బాబును తీసుకొని ఎత్తుకొని దుఃఖ భరితమైన, భారమైన ప్రార్థన చేశాము. ప్రతిరోజు తల్లి దండ్రులు పిల్లల్ని తీసుకొని ప్రార్థనకు వచ్చేవారు. యేసయ్య వాళ్ళ పట్ల కనికరపడి ఆ పిల్లల్ని స్వస్థపరిచారు. తల్లిదండ్రులు బలమైన విశ్వాసులుగా ఎదిగారు. వాళ్ళు భయంకరమైన పూజలు, మాంత్రిక శక్తులను ఆశ్రయించిన వారు ఒకప్పుడు. కానీ అవి అన్నీ వట్టివే అని క్రీస్తును స్వరక్షకుడిగా అంగీక రించి బాప్తీస్మం తీసుకున్నారు. బలమైన విశ్వాసులుగా వారు పొలంలో పని చేయడానికి వెళ్ళి అక్కడ క్రీస్తులో నడిపిస్తు న్నారు. గంగారెడ్డి అనేక ఆత్మలను సంపాదిస్తున్నాడు. మా సంఘానికి చాలా మేలుకరంగా ఉన్నారు. వాళ్ళు చాలా ధనవంతులైనా దీనత్వం ధరించుకున్న వాళ్ళు. సొంత పొలంలో పనిచేయడానికి వచ్చిన వాళ్ళకు దినమంతా సువార్త చెబుతున్నారు. వాళ్ళ అమ్మ సుశీల, తండ్రి నాగన్నలు క్రీస్తును ఒకప్పుడు ద్వేషించినవారు, వీళ్ళు కూడా యేస్యయ్య శక్తి తెలుసుకొని ప్రతి ఆదివారం చర్చికి వస్తారు.

వాళ్ళ ఇంట్లో అద్దెకు ఉంటున్న రెండు కుటుంబాల వారిని క్రీస్తులో నడిపిస్తున్నారు.

కసాయి రాజవ్వ అనే స్త్రీ ఎంతో దురాత్మ చేత బాధపడుచుండేది. నాగుపాము ఆమెకు మాత్రమే కనిపిస్తూ భయపెట్టేది. ఆమెను దురాత్మ బాధించక ముందు ఎప్పుడు బలహీనతతో బాధపడుచుండేది. అప్పుడు నాకు ఆమె తెలుసు. ఒకసారి. ప్రార్థనకు రా అమ్మా! అని చెప్పాను. కానీ ఆమె నిర్లక్ష్యం చేసింది. దురాత్మ బాధించగా అనేక నిద్రలేని రాత్రులతో బాధపడుచున్నప్పుడు నేను జ్ఞాపకం వచ్చాను. ఆ అమ్మ దగ్గరకు వెళ్ళాలనిపించింది. వాక్యం చెప్పి బలపరచగా ఆమెను యేసయ్య స్వస్థపరిచారు.

నాకు ఒక స్త్రీ తెలుసు. ఆమె పేరు అరుణ, లంబాడి తెగవారు. వాళ్ళు గుడుంబా పెట్టేవాళ్ళు. అన్ని రకాల పనులు చేసుకుంటారు. వాళ్ళ పిల్లలు సండేస్కూల్‌కి వచ్చేవాళ్ళు. వాళ్ళ తల్లి పిల్లల్ని శ్రద్ధతో పంపేది. ఆమెకు సువార్త ప్రకటిస్తే అంత శ్రద్ధ చూపేది కాదు. అన్య పండుగలు ఆచరించేది. వాళ్ళ అమ్మ వాళ్ళు విగ్రహారాధికులు కాబట్టి ఆమె అంతగా యేసయ్య గురించి చెబితే పట్టించుకునేది కాదు. కాబట్టి నేను కూడా ఆమెను గురించి పట్టించుకునే దాన్ని కాదు.

కానీ నా స్వంత ప్రార్ధనలో దేవుడు ఆమె గూర్చి జ్ఞాపకం చేసేవాడు. కాబట్టి ఆమె గురించి ప్రార్థిస్తుండేదాన్ని. కొన్ని రోజులకు రోజు ప్రార్ధనలకు వచ్చి బాప్తీస్మం తీసుకొని బలంగా తయారైంది.

అనేక మంది నేను పొందిన శ్రమలను కళ్ళారా చూచినవారు దేవుడు నా పక్షంగా ఉండి నా సమస్త ఉపద్రవ ముల నుండి విడిపించాడు అని తెలుసుకొని ప్రార్ధనకు వస్తూ విశ్వాసులైరి.

పెద్ద మేళ్ళు మాత్రమే కాక చిన్న చిన్న విషయాల్లో కూడ ప్రభువును అడిగేదాన్ని. చాలా చిన్న విషయం అయినా మన మనస్సును కృంగ చేయగలదు. సంతోషపరచ గలదు.

ఈ మధ్య అనగా ఒక రెండు సంవత్సరాల నుండి మా స్కూల్ పిల్లల తలలో ఒక క్రొత్తరకం పువ్వు చూచేదాన్ని. నాకు ఒక బలహీనత. పూలచెట్లు అంటే చాలా ఇష్టం. పిల్లల్ని అడిగేదాన్ని. నాకు అలాంటి చెట్టు కావాలని. ఎవ్వరూ తెచ్చి ఇవ్వలేదు. ఆ పూలతోట ఇబ్రహీం పట్నంలోనే ఉందని తెలిసింది. కానీ నాకు ఎవ్వరూ తెచ్చి ఇవ్వడంలేదు.

కానీ నాకు తెలుసు. నేను ఏది ఆశ పడినా ఆలస్యం అయినా అద్భుతంగా ఒక్కటి కాదు, చాలా యేసయ్య నాకు ఇప్పిస్తాడని.

ఒకరోజు నా భర్త స్టూడెంట్ ఇంటికి వాళ్ళు పిలిస్తే బండి మీద పోయాము. ఆ రోజు సెలవు. వాళ్ళ ఇంటి ముందు ఉన్న ఇంట్లో తొట్టెలో ఈ పూలచెట్టు చూశాను.

ఒకటే ఉంది కాబట్టి ఇవ్వరు. దాని కొమ్మ

**తరువాయి భాగం 25 వ పేజీలో**

# నేను - నా కుటుంబము ??

**శ్రీమతి విక్టోరియా రుక్మిణి, మార్కాపురం**

యెహోషువ 24:15 – నేనును, నా ఇంటివారును యెహోవాను సేవించెదము.

1కొరింథీయులు 11: 23-32 :- ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తి పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, దాని విరిచి – ఇది మీ కొరకైన నా శరీరము, నన్ను జ్ఞాపకము చేసుకొనుటకై దీని చేయుడని చెప్పెను. ఆ ప్రకారము భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తుకొని – ఈ పాత్ర నా రక్తము వలననైన క్రొత్తనిబంధన. మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్లా నన్ను జ్ఞాపకము చేసుకొనుటకై దీని చేయుడని చెప్పెను.

ఎవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో లేక ఆయన పాత్రలోనిది త్రాగునో వాడు ప్రభువు యొక్క శరీరము గూర్చియు, రక్తమును గూర్చియు అపరాధి యగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను ఉపేక్షించు కొనవలెను. ఆలాగు చేసి, ఈ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలయును. ప్రభువు శరీరమని, వివేచింపక తిని, త్రాగు వాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నారు. అయితే మనలను మనమే విమర్శించుకొనిన యెడల తీర్పు పొందక పోదురు.

అయ్యో! ఎన్ని హెచ్చరికలు మనకుండగా, నేను నా కుటుంబము ఐకమత్యముగా ప్రభు సంస్కారములో పాలు పొందము అని వెళ్ళుచున్నారు. కొందరు తల్లిదండ్రులు ఈ విధముగా ప్రభుసంస్కారము తీసుకొనక వెళ్ళుచు, తమ సంతానమునకు ఏ మాదిరి చూపగలుగుచున్నారు. తల్లి దండ్రులు తీసుకొనక వెళ్ళుట చూచి వారి బిడ్డలు కూడా అంత దివ్యమైన పరలోక రాజ్యమును పోగొట్టుకొని, నేను నా కుటుంబములో ఎవరిని సేవింతుము అను ప్రశ్నకు వారే జవాబు చెప్పవలయును. ఒక్కసారి బల్లలో చేయి వేస్తే దాని యొక్క ప్రత్యేకత ద్వారా నీ కుటుంబము ప్రతి నిమిషము శాపమునకు లోనుకాక నేను నా కుటుంబము రక్షింపబడుదుము అనునది నెరవేర్చబడును.

ఆలోచిస్తారా? వెనుకకు వెళ్తారా? నీ కుటుంబము ను రక్షించుకుంటారా? అయ్యో! మేము పాపులము అనే బిరుదుతో నరకమునకు వెళ్తారా? **(సమాప్తం)**

# ప్రయాణంలో ఓ మజిలీ

2011 జనవరి 26 ఉదయం నిద్రలేచి బయటకు రాగానే ఇంటిముందు కాపలా ఉండే వారు వచ్చి రాత్రి ఓ పోలీస్ పెట్రోల్ కారు మా వీధిలోనికి వచ్చింది. డ్రైవర్ కారును రివర్సులో తెచ్చి నా మారుతి కారును కొట్టింది అని చెప్పారు. మరి నన్ను ఎందుకు నిద్రలేపలేదు అన్నాను. ఆ డ్రైవర్ కూడా పోలీసే! ఉదయం వచ్చి మారుతిని బాగుచేయిస్తా నన్నాడు అనిచెప్పారు. కారు దగ్గరకు వెళ్ళాను. కుడిప్రక్కన వెనుక తలుపుకు గట్టి దెబ్బ తగిలింది. తలుపు – దాని తర్వాత భాగము దెబ్బతిన్నాయి. అంతలో నా కుమారుడు వచ్చి వెంటనే పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేస్తానన్నాడు. నేను కారుని పరీక్ష చేస్తూ ఉన్నాను. నా హృదయం ఎంతో క్షోభపడింది. ఇప్పుడు దాన్ని బాగు చేయించాలంటే రెండు రోజులు పని దండుగ. రెండు వేలైనా డబ్బు కావాలి. ఉదయం పూట ప్రార్థనా గదికి వెళ్ళటానికి సమయం అయింది. ప్రార్థన గదిలోకి పోవాలంటే...

మీరు ప్రార్థన చేయునప్పుడు నీ గదిలోకి వెళ్ళి తలుపు వేసి రహస్యమందు చూచు నీ తండ్రికి ప్రార్థన చేయుము అని యేసుప్రభువు చెప్పాడు. గది తలుపులు వేయడమంటే మన హృదయపు తలుపులు వెయ్యాలి. మరి ఇప్పుడు అన్యాయముగా నా కారును గుద్ది వెళ్ళిపోయిన ఆ పోలీసు విషయం, ఆ బాధ నా హృదయములో నుండి బయటకు పోతే కదా! కానీ నా గది తలుపులు వేసి రహస్య ముందు చూచు నా తండ్రికి ప్రార్థన చెయ్యగలిగాను.

రహస్యమందు చూస్తున్న నా తండ్రి రాత్రి నా కారుకు దెబ్బ తగులకుండా కాపాడలేదా? ఆయన చూస్తుం డలేదా? ఆయన (allow) ఒప్పుకొంటేనే కదా! నా కారుకు దెబ్బ తగిలింది. 70 సంవత్సరాల వయస్సులో చిన్న తల నొప్పి కూడా రాకుండా నా శరీరాన్ని ఎల్లప్పుడు నా తండ్రి కాపాడుతున్నాడు. ఈ కారును నేనే డ్రైవ్ చేస్తున్నాను. నా డ్రైవింగ్‌లో నేను ఎన్నో పొరపాట్లు చేసి ఉన్నాను. నేను ఎప్పుడు శిక్షించబడలేదు. ఇప్పుడు నా కారుకు తగిలిన దెబ్బ నా వలనే అయితే నేనేమి చేస్తాను?

నాకు సొంత కారు ఇచ్చిన దేవుడు – దాని రిపేర్లకు పెట్రోలుకు కూడా దినదినము డబ్బు ఇస్తున్న దేవుడు ఇపుడు దీని రిపేరుకు కూడా డబ్బులు ఇస్తాడు. కారుకు దెబ్బ తగలటానికి అనుమతించిన దేవుడే బాగు చేయిస్తాడు అనుకొనినప్పుడు నేను నా ప్రార్థనా గదికి తలుపు వేయగలిగాను. హృదయం ప్రశాంతమయింది.

మారుతి కారు దగ్గరకి వచ్చాను. దెబ్బతగిలిన తలుపు తీయటానికి, మూయటానికి దానికి తగిలిన దెబ్బ అడ్డం కాలేదు. ఆ పోలీసు కారు ముందు భాగములో గుద్ద కుండా ప్రభువు తప్పించాడు. ఇంకా పెద్ద దెబ్బ తగులకుండా ప్రభువు కాపాడాడు అనుకొన్నాను. ఆ యాక్సిడెంటు చేసినది ఒకవేళ నా కుమారులలో ఒకరయితే ఏమి చేస్తాను? అను కున్నాను. హృదయం నెమ్మది పొందింది. సంతోషం, నెమ్మది తో హృదయం నిండిపోయింది. రోజు నేను ఖర్చుచేసేది ఒక్క రూపాయి అయినా అది ప్రభువు ఇవ్వవలసినదే కదా! కాబట్టి ఇప్పుడు వచ్చిన ఖర్చుకూడా ఆయనే ఇస్తాడు. ఎవరిని తగువులాడ నవసరము లేదు అనుకొన్నాను.

✦ ✦ ✦

హన్నాకృపలో ప్రతినెల ప్రభువు చేసిన ఆశ్చర్య కార్యములు అనే శీర్షిక మీద కరీంనగర్ జిల్లా ఇబ్రహీం పట్టణం నుండి వ్రాస్తున్న శ్రీమతి రత్నకుమారి గారు ఇబ్రహీం పట్నంకు వచ్చి వారికి ప్రభువు కట్టించి ఇచ్చిన కొత్త ఇంటిలో ప్రార్థన చేసి వెళ్ళమని పదేపదే ఆహ్వానిస్తున్నారు.

ఈ విషయం వరంగల్‌లో గవర్నమెంటు పే – అండ్ – అకౌంట్సు ఆఫీసర్‌గా ఉండి హన్నాకృప ఆధ్యాత్మిక మాసపత్రికకు గౌరవ సలహాదారులుగాను, నాకు ప్రియ మిత్రులుగాను ఉంటూ ప్రతినెల ఎక్కవ ఆర్థిక సహాయము చేయుచున్న శ్రీ యడవల్లి ప్రసాదరావుగారితో ఫోనులో సంప్రదించగా ఆయన మీరు ఇక్కడికి రండి, ఇద్దరం కలిసి ఉదయం బయలుదేరి ఇబ్రహీం పట్నం వెళ్ళి ప్రార్థన చేసి

సాయంకాలం తిరిగి వస్తాము అన్నారు.

రెండవ తారీఖు రాత్రి 11.30 గంటలకు 'సంహపురి' లో బయలుదేరి 3వ తారీఖు ఉదయం 4.30 గంటలకు వరంగల్ వచ్చాను. కాంట్రాక్టర్ శ్రీ పోగుల భాస్కర్ గారితో కలసి బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు మేము ముగ్గురం ఇబ్రహీంపట్నం చేరాము. రత్నకుమారి గారు జిల్లా పరిషత్ హైస్కూలులో రికార్డు అసిస్టెంటుగా పనిచేయుచు తన భర్త హనోకుగారితో కలిసి సేవచేయుచూ అన్యజనాంగములో నుండి ప్రభువు కొరకు సంపాదించిన స్థానిక విశ్వాసులలో కొందరితో కలసి ప్రార్థన కూటము ఏర్పాటు చేశారు. భోజనము అయిన తర్వాత 3 గంటలకు తిరుగ ప్రయాణం సాగించాము.

కాని దారిలో యడవల్లి ప్రసాదరావు గారు పోగుల భాస్కర్ వారి ఇంటి వద్ద దిగి నన్ను రైల్వేస్టేషన్‌లో వదిలి రమ్మని డ్రైవర్‌తో చెప్పారు. ఓ బ్రిడ్జి దాటుతుండగా ఓ స్కూటర్ వానికి కారు తగిలింది. కానీ మామూలుగానే వెళ్తున్నాడు.

ఓ బాట ఎర్రని లైటు వెలుగుతుంటే కారు ఆగింది. ఆ స్కూటర్ అతను వచ్చి ఏదో మాట్లాడుతున్నాడు. అయితే కారు అద్దాలు ఎత్తినందున నాకు అర్థంకాలేదు. మరలా బ్లూ లైటు వెలిగింది. కారు స్టార్టు అయింది. ఈ సారు ఆ స్కూటర్ వానికి అందకుండా కారు చాలా స్పీడ్‌గా నడిపిస్తున్నాడు. సమయం రాత్రి 8.30 గంటలు అయింది. వరంగల్ వీధులు జనంతో నిండి ఉన్నాయి. కొన్ని కిలోమీటర్లు పోయిన తర్వాత డ్రైవరు – సార్ మిమ్మల్ని ఇక్కడ దించుతాను. వేరే ఆటోలో రైల్వే స్టేషన్‌కి వెళ్తారా అన్నాడు. సరే అన్నాను. అతను ఓ సందులో కారు ఆపి వెళ్ళాడు. నేను స్టేషన్‌కి వెళ్ళే సర్వీసు ఆటో ఎక్కి స్టేషన్‌కి వచ్చాను.

భుజానికి ఓ బ్యాగ్, చేతులో సూట్‌కేస్‌తో ఆటో దిగి రెండడుగులు వేశాను. ఏమయిందో నాకు తెలియదు కానీ, నేను గాలిలో లేచి మూడు గజాల దూరంలోపడ్డాను. బ్యాగ్ ఒకచోట, పెట్టెఒకచోట పడ్డాయి. నా ఎడమకాలు 'షూ' క్రింద సోల్ ఊడిపోయింది. జనం చుట్టూ మూగారు. నన్ను మోటార్ సైకిల్‌తో గుద్దిన 25 ఏండ్ల కుర్రాడు, అతని వెనుక కూర్చున్న 12 సం॥ల కుర్రాడు నా వద్దకు నన్ను లేపటానికి వచ్చారు. నేను లేచి నిలుచున్నాను. సామాను అంతా తీసుకున్నాను. సెల్ ఫోను బెల్టులోనే ఉంది. మోటారు సైకిల్ గుద్దిన చోట విపరీతమైన నొప్పి కలిగింది. కొంచెం సేపే! తర్వాత మామూలు గానే ఉంది. నా శరీరములో ఏ ఎముకయినా విరిగిందేమో చూసుకున్నాను. అంతా బాగానే ఉంది. మోటారుసైకిలు యవ్వనస్తుని కొందరు కొట్టబోతున్నారు. నేను వారి దగ్గరకు వెళ్ళి – అయింది ఏదో అయింది. మన పిల్లోడైతే మనం ఏమిచేస్తాము? అయినా నాకేమి కాలేదు కదా! వదలండి అని స్టేషన్ తట్టుతిరిగాను.

జి.టి. ఎక్స్‌ప్రెస్ వెళ్ళిపోయింది. పద్మావతికి ఒంగోలుకు టిక్కెట్టు తీసుకొని లేడీస్ కంపార్టుమెంటులో ఎక్కి కూర్చున్నాను. ఉదయం 3 గంటలకు ఒంగోలు చేరాను.

ఉదయం నిద్రలేచినప్పుడు మోటారు సైకిల్ గుద్దిన చోట నొప్పిగా ఉండినది. కానీ మూడురోజుల తర్వాత ఎక్కడా నొప్పిలేదు. ఏ మందు కూడ వాడలేదు.

ప్రభువు తన చేయిని అడ్డం పెడితే యాక్సిడెంటు తేలికగా మాసిపోతుంది.

**(సమాప్తం)**

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి గారు 6

తండ్రిని గూర్చి... ప్రకాశరెడ్డిగారు

నా మట్టుకైతే ఆయన నడిపింపును బట్టే ప్రభువును నమ్ముకొని ఏ పనిలోనైనా ప్రార్ధన ద్వారా సఫలతను పొందు కుంటున్నాను. జీవితంలో ప్రభువు నాకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ జీవితంలో సాధించవలసింది ఏమీ లేదు. ఈ నా స్థితికి యేసయ్య కృప, నాన్న ఆశీర్వాదం, నా భార్య పద్మావతి నిత్య ప్రార్ధనలేనని నిరాటంకంగా చెప్ప గలను. చర్చికి వెళ్ళినప్పుడల్లా చిన్నాన పురుషోత్తమరెడ్డి గారి సమక్షంలో ఉంటే నాకు, తండ్రి ప్రక్కనే ఉన్నాడనే భావన ఇప్పటికీ వస్తుంది. నాన్న గారు లేని లోటు ఎప్పటికీ వెలితిగానే ఉంటుంది.

## ఆధ్యాత్మిక క్రమశిక్షణ : –

నాన్నగారు నేర్పిన ఆధ్యాత్మికతతో కూడిన క్రమశిక్షణ అన్నదమ్ములందరిలో, అక్కచెల్లెళ్ళందరిలో ఇప్పటికీ సంపూర్ణంగా ఉంది. అందువల్లనే ప్రభువు మిమ్మల్ని సంఘంలో, సమాజంలో గౌరవంగా జీవించుటకు కావలసిన వనరులు సమకూర్చియున్నారు.

ఈ ఆధ్యాత్మిక మార్గంలో నిత్యం నడవడానికి ఈ వాక్యభాగాలు ఎక్కువగా స్మరణకు వస్తుంటాయి.

1. దేని కాలమందు అది చక్కగా జరుగునట్లు సమస్తమును ఆయన నియమించి యున్నాడు. **ప్రసంగి 3 : 11**
2. కష్టార్జితము వలన సుఖమును అనుభవించుట దేవుడిచ్చిన వరమే! అందులో మన గొప్పతన మేమీ లేదు. **ప్రసంగి 3 : 13**
3. చేయుటకు నీ చేతికి వచ్చిన ఏ పనినైననూ నీ శక్తి లోపము లేకుండా చేయుము. **ప్రసంగి 9 : 10**
4. విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టులై యుండుట అసాధ్యము. **హెబ్రీ 11: 6**
5. తన యందు భయభక్తులు గలవారి యందు, తన కృప కొరకు కనిపెట్టు వారి యందు యెహోవా ఆనందించు వాడైయున్నాడు. **కీర్తన 147 : 11**
6. నీతిమంతుని పెదవులు అనేకులకు ఉపదేశించును. **సామెత 10 : 21**
7. నీ తండ్రి ఆజ్ఞను గైకొనుము, నీ తల్లి ఉపదేశమును త్రోసి వేయకుము. **సామెత 6 : 20**
8. అన్యాయము చేత కలిగిన గొప్ప వచ్చుబడి కంటె, నీతితో కూడిన కొంచెమే శ్రేష్టము. **సామెత 16 : 8**
9. పరాక్రమశాలి కంటే దీర్ఘశాంతము కలవాడు శ్రేష్టుడు; పట్టణము పట్టుకొను వాని కంటె మనస్సును స్వాధీనపరచు కొనువాడు శ్రేష్టుడు. **సామెత 16 : 32**
10. నీతిమంతుని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకరము. **సామెత 10 : 7**
11. నీతిమంతుడు బాధనుండి తప్పింపబడును. **సామెత 11 : 8**
12. సత్ప్రవర్తన గలవారై నమ్మకమైన సృష్టికర్తను తమ ఆత్మలను అప్పగించుకొన వలయును. **1పేతురు 4 : 19**
13. తాము భూమి మీద పరదేశులమును యాత్రికులమునై యున్నామని ఒప్పుకొని విశ్వాసము గలవారై మృతినొందిరి. **హెబ్రీ 11 : 13**
14. నీతి మార్గములో జీవము కలదు, దాని త్రోవలో మరణము లేదు. **సామెత 12 : 28**
15. ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు చేరును. **ప్రసంగి 12 : 7**
16. ఆయన ఏర్పరచిన స్థలములో నివాసము చేయుటకు వెళ్ళినారని నమ్ముచున్నాము. **యోహాను 14 :1– 4**

## త్యాగానికి ప్రతిరూపమైన తల్లి ప్రేమ :–

దేవుని సృష్టికార్యంలో స్త్రీకి ఎంతో ప్రాధాన్యత ఉంది. పురుషుని ద్వారా స్త్రీ అని రాయబడినప్పటికి, సృష్టికార్యంలో స్త్రీకి ఉన్న ప్రాధాన్యత పురుషునికి తక్కువే!

ఓ కుటుంబంలో తండ్రి ఇంటి యజమానిగా గుర్తింపబడినా – బిడ్డల పుట్టుకలో, పోషణలో పురుషాధిక్యత ఉన్నా – తండ్రి శ్రమ కంటే తల్లి త్యాగం ఎంతో గొప్పది. తన బిడ్డల ఎదుగుదలకు తన జీవితాన్ని ధారపోస్తుంది.

తండ్రి నిర్మాతగా కుటుంబాన్ని నిర్మించినా, తల్లి సూత్రధారియై ఆ కుటుంబాన్ని నడిపిస్తుంది. తల్లి తన బిడ్డల కోసం మూడు దుర్భరమైన కష్టాలను భరిస్తుంది. మొదటిది తొమ్మిది నెలలు తన బిడ్డను మోస్తుంది. రెండవది ప్రసవ సమయంలో ఆమె పడే బాధ వర్ణణాతీతం. మూడవది పుట్టిన బిడ్డకు తన పాలను, శక్తిని ఇచ్చి పోషిస్తుంది. తండ్రి తన సంపాదనతో ఎక్కువ వసతులు సమకూర్చినా, తల్లి చాకచక్యంతో ఆ వసతులను సరియైన విధానంలో ఉపయోగించుకునేలా ఓర్పుతో, నేర్పుతో వారిని ముందుకు నడిపిస్తుంది. తన కుటుంబం కోసం తన ఆరోగ్యాన్ని సహితం లెక్కచేయకుండా శ్రమిస్తుంది. అందుకే తల్లిని తండ్రిని దూషించడం ఘోరమైన అత్యంత పాపకార్యంగా పరిగణించబడుతుంది.

మన సమాజంలో స్త్రీ చిన్నతనంలో తండ్రి మీద, వివాహమైన తరువాత భర్తమీద, ముదిమి వయసులో బిడ్డల మీద ఆధారపడుతుంది. అన్ని వయస్సులలో వీరందరి మన్ననలను పొందగలిగిన స్త్రీ ఎంతో ఘనురాలు.

ప్రభువైన క్రీస్తు సిలువ మరణం పొందుతున్న సమయంలో కూడా తన తల్లిని గూర్చిన ఆవేదనతో, తన తల్లి బాధ్యతను శిష్యుడైన యోహానుకు అప్పగించినట్లుగా సిలువమీద పలికిన మూడవ మాటలో మనం గమనించగలం. కుటుంబంలో, సంఘంలో, సమాజములో ప్రతి స్త్రీకి స్వేచ్ఛ, గౌరవాన్ని మనం తప్పనిసరిగా ఇవ్వాలి. ఆమెను ఒంటరిని చేసి, ప్రతి పని ఆమెకు అప్పగించి మానసికంగా ఎదగనివ్వకుండా చదువుకు దూరం చేయకూడదు. సమాజంలో స్త్రీ విలువ దిగజారిపోవడానికి కారణం – స్త్రీని పురుషునితో సమానంగా చూడకపోవడం వలననే. "ప్రతి వ్యక్తి విజయము వెనుక ఒక స్త్రీ ఉంటుంది" అనే మాటను అక్షరాల నిజం చేయగలిగింది మా అమ్మగారు!

**(సశేషం)**




**ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య**



**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో**

**99 0 88 22 365 Days**

**నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

# శారా అబ్రాహాము



శ్రీమతి శారా అబ్రాహాము, కాకినాడ

మేము జీసస్‌లోకి రాకముందు రోజులు తలుచుకుంటే ఎంతో సిగ్గనిపిస్తుంది.

సోమవారం పలికే (అంటే గద్దె అని కూడా అంటారు) ఆడవాళ్ళు గానీ, మగవాళ్ళు గానీ పూనకం వచ్చి ఊగిపోతూ కుటుంబ విషయాలు – మేము పొగవేసే కొద్దీ ఇంకా పెద్దగా అరుస్తూ మాట్లాడేవారు. విరుగుడుకే ఏవేవో చెప్పేవారు. కోయవాడిని పిలిచి జాతకం చెప్పమనే వారము. సోదివాళ్ళు (ఎరుకల స్త్రీలు) వీధిలో పోతుంటే పిలిచి చెయ్యి చూపించగానే చనిపోయిన ఆత్మలు వచ్చి మాట్లాడేవి. వాళ్ళు ఊగుతూ వారి వాయిద్యము వాయిస్తూ వారి భాషలో తిట్లు కూడా తిట్టేవారు. తావీదులు, పంచలోహం, ఆంజనేయ విగ్రహాలు, తొమ్మిది గ్రహాల విరుగుడుకు పంచలోహం రేకుల మెడలో సూత్రాలతో కలిసి కట్టుకోమని చాలా డబ్బులు, సామాగ్రి తీసుకొనేవారు. మేము పిచ్చిగా నమ్మేసి ఇస్తుండేవారము.

ఇక – చిలుక ప్రశ్నలు ఇంకా పిచ్చి. ఆ శుక్ర, శనివారాల్లో వెళ్తుండేవారిని పిలిచి చిలుక దగ్గర కూర్చునే (వారము) దానిని. నాకెప్పుడూ వెంకటేశ్వరుని ఫోటో వున్న కార్డు ఆ నోరు లేని ప్రాణి చిలుక వేసేది. ఆ చిలుక జోస్యం కూడా మహా ఆశతో చూపించుకొని 11 వారాలు, 21 వారాలు ఇలా ఏవేవో చెప్పేవారు. జీసస్‌లోకి వచ్చాక ప్రారంభ సమయంలో (ఆసక్తి మిగిలివుంది) చూపిస్తే ఏసుప్రభువు ఫోటో ఆ చిలుకే తీసింది. ఎంత మ్యాజిక్? ఇదంతా ఒక విధమైన ట్రిక్ అని గ్రహించాను. మన బలహీనతల వలన వాళ్ళు ఆ విధంగా చేస్తారు. వారి జీవనోపాధి వెళ్ళాలి కదా!

జీసస్‌లో బాగా వున్నవారు కూడా జాతకాలు రాయించటం, జ్యోతిష్యము చూపించుట, చిలుక ప్రశ్నల వారిని రప్పించుట – ఈ విధముగా చేయుట చాలా విచారకరమైన శోచనీయం. వాళ్ళు నామకార్థ క్రైస్తవులని వేరే చెప్ప నక్కర్లేదు. ఇక సినిమాల గురించి – పండుగలు వస్తే చాలు, ఉదయం టెంకాయ, అరటిపండ్లు, ఇంకా చాలా పూజా సామాగ్రితో గంట కొట్టే అలవాటు, హారతి ఇయ్యటం, ఆ సాయంకాలం క్రొత్త సినిమాలకు ఎగబడుట, అప్పటి సాంప్రదాయం. లైన్లో నిలబడి అరగంట ముందుగా వెళ్ళి మా అమూల్య జీవిత సమయాన్ని ఆ సినిమా హాల్లో గడిపి, ఆ రాత్రి ఏదో సాతాను దుష్ట, క్షుద్రశక్తులు వెంబడి రావటము, మర్నాడు తలబాధ, ఒళ్ళు నొప్పులు, పీడకలలతో బాధపడేదాన్ని. కారణం దిష్టి తీసిన కొబ్బరి చెక్కలు, నేలపై కొట్టి పారేసిన దిష్టి గుడ్లు దాటుకొని వచ్చినందువలన!

కానీ ఇపుడు స్కూటరుపై గానీ, నడచి గానీ, ఆ కొబ్బరి చిప్పలను దాటుతూ ఏసు రక్తం, ఏసు రక్తం అంటూ (అవి తగిలినా) ఏ భయం లేకుండా ఇంటికి చేరటము. కాళ్ళు కూడా లోపలికి వచ్చాకే కడుగుకుంటాము. ఏసయ్య కాపుదలలో ఉన్నాము కనుక ఏ క్షుద్రశక్తులూ మా దగ్గరికి రావటం మానేశాయి. ఆ పూజల జీవితంలో మా మెడలో సూత్రాలతో పాటు వరలక్ష్మీదేవి పూజలో పెట్టి కట్టుకున్న బంగారపు లక్ష్మీ రూపులంటారు. అవి నాలుగేసి, ఆరేసి, మా మెడలో ఉన్నా దెయ్యం బాధలు మాత్రం పోయేవికాదు. ఇపుడైతే గాలి, ధూళి, దెయ్యాలు ఏసుబిడ్డల దగ్గరకే రావు. ఏసు నామం చెప్పగానే కాలిపోతున్నాయి. ఇదెంత గొప్ప విషయం? ఎంత ధన్యత? దేవునికి స్తోత్రములు.

ఇపుడు కొందరైతే గతకాలంలో వ్యర్థముగా సినిమాలకెళ్ళేవారు, ఆదివారం ఆరాధనలకి టైంకి రారు? ఆరాధనలో ఎక్కువ సమయంలో కూర్చుంటే నడుం లాగుతుందని, కాళ్ళు పీకుతాయని పావుగంటలో ముగుస్తుందనగా చర్చికి వస్తుంటారు. సినిమా హాల్లో 3 గంటలు కూర్చుని సమయాన్ని వ్యర్థ పరచిన వారు, ఈ నిజదేవుని ఆదివారపు ఆరాధనకి ఎందుకో అంత బాధ?

నా వయసు 23 అంటే ఆశ్చర్యపోయారు. 23 వ పెళ్ళిరోజు అంటే... ఆత్మీయ జీవితం (క్రీస్తులోకి వచ్చి) 23 సం॥లయింది. 39వ సం॥లో దేవుని మార్గంలోకి వచ్చాను. ఇప్పుడు 63లోకి (జన్మరీత్యా) అడుగుపెట్టాను.

2008లో గుర్రవరం క్రిస్మస్ ఆరాధన కెళ్ళి తిరిగి వస్తుండగా – ఆ లైన్ రోడ్స్ వేస్తున్నందు వలన పెద్ద పెద్ద గోతులు, రాళ్ళు అది చాలా ఎత్తు పల్లాలు, చాలా భీభత్సంగా వుంది. ఆ ప్రాంతంలో లైట్లు లేవు. నా స్కూటర్‌కి వున్న లైటు రెండు రోజుల క్రితం రిపేర్ అయి వెలుగుట

లేదు. మెకానిక్ వున్న సమయంలో నేను వెళ్ళటం కుదరలేదు. తీరా సమయం 11 గంటలు అయింది. ఎదుటినుండి వచ్చే స్కూటర్ల, ఆటోల, లైటింగ్‌ని బట్టి తెలివిగా నడిపాను. చాలా భయం భయంగా, కారణం? నా భర్త అబ్రహాం గారు (డయాబిటీస్ పేషెంట్, నీర్సంగా వున్న వారు నా వెనుక వున్నారని) జనసంచారం లేదు. రాకపోకల వాహనాలూ తగ్గిపోయాయి. నాకు చాలా ఆందోళన కల్గి ఏసయ్యని ప్రార్థించుతూనే నడుపుతున్నాను. ఎవరో ఆగమనినట్లుగ సడన్ బ్రేక్ వేసి ఆగాను. లైటింగ్ లేదు. ఆగిచూస్తున్నాను. అంతలోనే వాహనం రావటంతో నేనెక్కడ సడన్‌బ్రేక్ వేసి ఆగానో చూస్తే ఒళ్ళు జలదరించింది. ఆ పెద్ద గోతిలో (చాలా వెడల్పుతో ఉంది, లోతుగాను) స్కూటర్‌తో బాటు ఇద్దరం పడివుంటే మా వారికి చాలా సెన్స్‌లెస్ సీరియస్ అగును. నాకూ పెద్ద దెబ్బలు తగిలి, ఏ ఒక్కరి సహాయాన్ని పొంది వుండే వారం కాదు. ఏసయ్య హాస్పిటల్‌పాలు మమ్మల్ని కానీయలేదు. గుండె వేగంగా కొట్టుకొని చాలా భయంతో వణుకుతున్న సమయాన్ని వర్ణించలేను. దేవునికి స్తోత్రములు!

కాపు కులం వారు కాపులు, చెట్టి బలిజ వారు, కమ్మవారిని కమ్మవారి చర్చికే! ఇలా కొందరు కులం ఫీలింగ్ ని వదలలేక పోవడం ఎంతో విచారించాల్సిన బాధాకర విషయం. పెళ్ళిళ్ళు కూడా ఏ కులం వారు ఆ కులం వారినే చేసుకుంటూ గొప్పక్రైస్తవులుగా చెలామణి అవుట – అదీ విచారించ తగిన విషయమే!

ముహూర్తాలు పెట్టి చేసిన ఎన్ని పెళ్ళిళ్ళు విడాకుల తో ముగిసాయి? ఇది నాకెంతో విచారము కల్గిస్తుంది. అరుంధతి నక్షత్రం కనపడకపోయినా ఆ ప్లేసు చూపిస్తూ పంతులు గారు నవ వధువులచే మ్రొక్కిస్తారు. మా కుమార్తె, అల్లుడు ఇద్దరూ విశ్వాసులే! వీరిద్దరికీ చాలా గొప్ప సాక్ష్యాలున్నాయి.

2010లో దోహకత్తర్ లో ఉద్యోగం చేస్తుండగా ఒక రోజు (తన నివాస స్థలాన్ని డ్యూటీ స్థలానికే అప్ అండ్ డౌన్ బస్సులుంటాయి.) బస్సు ఎక్కబోతే రష్‌గా ఉందని ఎక్కబోయి ఆగిపోయారట అల్లుడు కరుణాకర్! కొంతసేపు ఆగన తర్వాత నెక్స్ట్ బస్సులో బయల్దేరితే ఆ దారిలో ముందు వెళ్ళిన బస్సు ప్రమాదం జరిగి దానిలో వున్న ముప్పైమంది ఆన్ ద స్పాట్ డెడ్ అంటే అక్కడికక్కడే మరణించటం చూసి నిశ్చేష్టుడైనాడట. దేవునికి వంద నములు, స్తోత్రములు. దేశంకాని దేశంలో ఎంత ప్రమాదం దేవుడు తప్పించాడు. హల్లేలూయా!

మా కుమారుని బాబుకి 2006లో విరేచనాలతో బాధపడగా చూపు దోషం అని కొందరు, గాలి దెయ్యం అని కొందరు దిగదుడుపులు తీయాలి అని కొందరు చెప్పారు. జూన్ 13న కూటం పెట్టించాము. నా కాలి గురించి దెబ్బతగిలినా ఎక్స్‌రేలో కాలికి ఏమీలేదు అని తెల్సింది రిపోర్ట్‌లో. దేవుని నామానికి స్తోత్రములు. నా మనవడికీ స్వస్థత జరిగింది. అందరూ ఆనాడు ఏవేవో అన్నారు. అందరి ప్రార్థనల వలన స్వస్థత జరిగింది.

(సమాప్తం)

## 19 వ పేజి తరువాయి భాగం

బ్రతకదు, దాని ప్రక్కన పిలకలు రావు. ఒక్కటే మొక్క చాలా వ్యాపిస్తుంది. సరే! మేము తిరిగి ఇంటికి వెళ్ళాలని బయటకు వచ్చాము. నేను నా భర్తతో ఆ తోట ఎక్కడ ఉందో నన్ను తీసుకుపో! అన్నాను. నా భర్తకు కూడా పూలమొక్క లంటే ఇష్టం. ఇద్దరం బండి మీద ఆ తోటకి వెళ్ళాము. అది 2 కిలోమీటర్ల దూరం ఉండవచ్చు. అక్కడికి వెళ్ళాము. దేవుని దయవలన తోటమాలి, ఆయన భార్య, పిల్లలు ఉన్నారు.

వాళ్ళను అడిగి తోట చూస్తామని తోట చూశాము. కొంచెంసేపు మాట్లాడి, వెళుతూ – అడగాలా, వద్దా అనుకుంటూ బల్బ్ మొక్క ఇస్తారా? అని అన్నాను. వాళ్ళు చాలా సంతోషంగా 12 మొక్కలను పీకి, ఒక కవర్లో పెట్టి ఇచ్చారు. దేవునికి స్తోత్రం. చూసి వస్తాము అనుకున్నాను. కానీ నా దేవుడు నా ఆశ గల ప్రాణాన్ని తృప్తి పరచినాడు. మా చర్చికి ప్రార్థనకు వచ్చే లక్ష్మీరెడ్డి అనే వ్యక్తి కూడా 10 కంటే ఎక్కువ అదే పూలమొక్కలు తెచ్చాడు. అడిగిన దాని కంటే ఊహించిన దానికంటే అద్భుతాలు ప్రభువు చేస్తాడని నేను నమ్మాను.

(సమాప్తం)

# గొల్లపల్లి నతానియేలు



పోకిరి పిల్లలు విసిరి కొట్టిన పండ్ల యొక్క దెబ్బలు తిని దినమంతా యోగీశ్వరుని వలె నిలువబడి, చుట్టూ జనులు మూగి ఉండగా తేనెబిందువుల వంటి వాక్యాలను వెదజల్లేవారు. పాండిత్యం తెలిసిన వారమని తలంచి బండ ప్రశ్నలు వేసే పామరులకు చాకచక్యంతో జవాబుల నిచ్చేవారు. సందేహాలున్న వారెవరైనా నతానియేలు గారిని కలుసుకొనిన మీదట వాటిని తీర్చుకొని వెళ్ళేవారు. ఎట్టి చిక్కు ప్రశ్నలనైనా అనుభవ పూర్వకమైన ఉపమానాలతో బైబిలు, భగవద్గీత, భాగవతం, మొదలైన గ్రంధ రుజువులతో నిరూపించుచుండేవారు.

ఒక్కొక్కప్పుడు సువార్త ప్రయాణం మీద పోయి ఒకటి రెండు మాసముల వరకు ఇంటికి వచ్చువారు కారు. అంతవరకు తనకు కావలసిన సామాగ్రి తనతో కూడా తీసుకొని పోయేవారు. కావడి మోసే మనిషి నిత్యం తనతో కూడా నుండేవాడు. నతానియేలు గారు రెండు మూడుదినాలకు ముందే తీర్థం జరుగుచోటికి పోయి పాకలు, పందిర్లు వేయించి సువార్తికులందరికి సదుపా యాలు ఏర్పాటు చేసేవారు. కోటిపల్లి, వానపల్లి, వాడపల్లి, కోరుకొండ, అంతర్వేది మొదలైనవి ఈయన ప్రతియేటా మామూలుగా వెళ్ళు తీర్థాలలో ముఖ్యమైనవి. సువార్తికు లందరూ కలుసుకొనినప్పుడు తమకు అర్థంకాని వాక్య భావములను ఈయన నడిగి తెలుసుకొని నేర్చుకొని సంతో షించి వెళ్ళేవారు. మిషనరీ వారి సహాయము కొరకు గాని, జీతం కొరకు గాని ఆయన ఎన్నడు పనిచేయలేదు. నతానియేలు గారు మురమండ అనే గ్రామముకు తరచుగా వెళ్ళి అక్కడున్న కమ్మ వారి స్త్రీలకు సువార్త చెప్పుచుండే వారు. సువార్తను తమ వీధులలోను, ఇండ్లలోను చెప్పకూడ దని నతానియేలు గారిని పట్టుకొని గ్రామాధికారులు బొండ వేయించారు. రాత్రంతా బొండలో శ్రమ పడుతూ దేవుని కుమారుడు తన పాపాల కొరకు పడిన శ్రమల కంటే దేవుని నామము కొరకు తాను పొందుచున్న శ్రమలు గొప్పవి కావని చెప్పారు. మొగలపు సుజానమ్మ గారు, మేకా శారమ్మగారు మొదలైన వారు ఆయన చుట్టూ ఉండి ఏడ్చారు. బొండలో నుండి శ్రమపడుతూ "దేవుని ప్రేమ ఇదిగో జనులారా భావంబు నను దెలియరే" అను కీర్తనను ఆయన రచించి పాడారు. ఆయన కట్టిన కీర్తనలన్నింటిలో ఇది చాలా ముఖ్య మైనది. ఒకసారి "మద్రాసు మెయిలు" అను పత్రికలో ముఖ్య పేజీలో ఈ కీర్తనను గురించి, నతానియేలు గారిని గురించి ఆయన పనిని గూర్చి వివరింపబడినది. ఈ కీర్తనవల్లే ఆయన కీర్తి చాలా హెచ్చినది. ఆయన బొండలో ఉండి సువార్తను చుట్టూ మూగిన ప్రజలకు బోధించారు. రాత్రంతా బాధ ననుభవించారు. ఉదయాన్నే గ్రామాధికారులు వచ్చి బొండ విడగొట్టి ఆయనను విడుదల చేశారు. ఆ గ్రామంలో సువార్త ప్రకటించవద్దని ఆజ్ఞాపించారు. క్రైస్తవులుగా మారిన స్త్రీ, పురుషులకు పేర్లు మార్చవద్దన్నారు. అందుకాయన నేను సిలువను గురించి ప్రకటించుట తప్ప మరియే ఇతర నేరం చేశానో చెప్పండి? అన్నారు. ప్రతివారు మౌనంగా ఉండి జారిపోయారు. ఒక కమ్మ స్త్రీ, ప్రభువును నమ్మగా, ఆ గ్రామంలో దేవుని సేవకులుగా మారారు. అక్కడ సంఘాలు స్థాపించబడ్డాయి. చివరకు తన శ్రమ ఫలితం చూచి సంతో షించారు.

సువార్త సంచారంలో మురమండ వారైన ఎం. ఫిలిప్పు గారు, ధవళేశ్వరములో ఉన్న ఎన్. తామస్ గారు తరచుగా ఆయనతో కలసి పనిచేశారు. ఈ ముగ్గురు ఒకసారి విశాఖపట్నం వరకు సువార్త సంచారం కొరకు బయలు దేరారు. ఫిలిప్పుగారు సామర్లకోట వరకు వెళ్ళి అప్పటికది కొండప్రాంతమని యెంచి తనకు అనారోగ్యంగా ఉన్నందున మరల ఇంటికి వెళ్ళారు. నికోదమస్ తామస్ గారును తుని ప్రాంతం వరకూ వచ్చి బలహీనత వల్ల తిరిగి వెళ్ళిపోయారు. ఆ కాలంలో సరియైన కంకర రోడ్లు, రైలు మార్గాలు లేక పోయినా కాలినడకతో నతానియేలు గారు ఒంటరిగా కావటి సువార్త ప్రకటిస్తూ విశాఖపట్నం వెళ్ళి అక్కడ కొందరు భక్తులను చూచి తాను రచించిన కీర్తనలు వినిపించారు. ప్రసిద్ధ కవి పురుషోత్తమ చౌదరి గారికి నతానియేలు గారికి

ఉత్తర ప్రత్యుత్తరాలు ఉండేవి. కవి సార్వభౌముని మంచి ఉత్తరాలను చూచి పురుషోత్తమయ్య గారిని "నా ప్రేమ గల తండ్రీ" యని పిలిచేవారు. ఈ ప్రయాణంలో ఆ గొప్ప కవీశ్వరుని చూడాలని కోరి ఈ చిన్న కవీశ్వరుడు ముందుకు సాగబోయాడు. కాని జ్వర బాధవలన నిరాశతో వెంటనే ఇంటిముఖం పట్టారు. ఇంటికి చేరేసరికి మూడు నెలలు పట్టింది.

ఆ మూడు మాసాలలోను తన కష్ట సుఖాలేమియూ ఇంటికి వ్రాయనందు వలన భార్యాబిడ్డలు మిక్కిలి భయ పడ్డారు. కాని ప్రభువు కృప చేత ఆయన ఇల్లు చేరనందున భార్యాబిడ్డలు దేవుని స్తుతించారు. తదుపరి జ్వరం అధికమై మూడేండ్ల వరకూ కాళ్ళు పడిపోయి లేవలేని స్థితిలో ఉండి మరణాన్ని సమీపించారు. ఆయన తాను మరణిస్తాడనుకొని "ఇచ్చట ప్రేమలకిదియే కడవరి వచ్చియున్నదేమో, అచ్చట మనమందరము కలుసుకొని యానందింతుము గా॥ స్తో" అను కీర్తనను కవి రచించారు.

ఎన్ని ఔషధాలు వాడినా ఆ మొండి వాతం కుదరనందున ప్రకృతి డాక్టర్ల సలహా ననుస రించగా, ప్రభువు యొక్క మహా కృపవల్ల నడిచేటట్లు మరలా స్వస్థత నొందారు. ప్రభువు తన సేవ కొరకు మరలా లేవనెత్తి నందున పూర్వం కంటే గొప్పపనిచేయుటకు ఆశించారు. కాకినాడలోని మొట్టమొదటి క్రైస్తవ ప్రియులను దర్శించి ప్రభువు ప్రేమ కార్యాలను ఎక్కువగా మాట్లాడేవారు. నతానియేలు గారు బ్రతికియున్నంత వరకూ సువార్త చెప్పకుండా ఊరుకొనడని కొందరు దుర్మార్గులు ఆయనను చంపటానికి ఆలోచించారు. అప్పటి కాలంలో కట్టుబోతు తనం, యక్షిణీ, చిల్లంగి మొదలగు వాటి వలన మనిషిని నిలువునా చంపగలరను గొప్ప నమ్మిక ప్రజలకుండి సువార్త చెప్పబడకుండ యక్షిణి వారిని పిలిపించి ఆయనను చంపాలని అస్త్రప్రయోగం చేశారు. ఆ సంగతి తెలుసుకొని "ఆటపాటల వల్లను పాపము చాలా వేటాడుకొనువారలు, బూటకముల వారలు భువిలో యక్షిణి కాండ్లు మాటలాడక, అగ్ని మడుగులో పడి, కాలే కోపదినము వచ్చును. పాపుల గుండె పగులు కాలము వచ్చును" అను కీర్తన వ్రాశారు. సువార్త పనియందు స్థిరులై మంచి కీర్తనలు రచించే దేవుని వరం కలిగి ఉండిరి. విశేషంగా అన్యులు పెట్టు శ్రమలను ఓపికతో సహిస్తూ వారి ఆత్మ రక్షణ ముఖ్యంగా కోరారు. టి.హెచ్.హీలీస్ దొరగారితోను, మక్రె దొరగారితోను కలసి అప్పుడప్పుడు సువార్త పనిచేశారు.

## 5. శుభద్రపుర సంఘము

అపోస్తలుల కాలంలో కొన్ని క్రైస్తవ గృహాలలో సంఘాలుండినట్లు నతానియేలు గారి ఇంటిలో కూడ ఏక సంఘంగా ఉన్న వారి నందర్నీ శుభద్రపుర సంఘంయని ఎంచేవారు. తన కుటుంబ సంఘానికి తానే పాస్టరుగా నుండి ముంచడం ఆచారాలు జరిపించారు. నతానియేలు గారి బోధ ద్వారా ప్రభువును తెలుసుకొన్నవారు, కాలేరులో గుళ్ళ కెస్సియమ్మ, పలివెల మోషే, జక్కయ్య, అబ్రాహాము, ఇంకా కొన్ని కుటుంబాలు, నల్లూరులో వెంట్రు ఎలైజా, ఈయన నతానియేలు గారితో కావడి మోయుచు సువార్తలో చాలా సహాయం చేశాడు. అంగరలో గొల్లపల్లి జెకర్యా, ఆయన భార్య రాహేలమ్మ జెకర్యాగారు పెద్దాపురం తాలుకా గద్దెనపల్లి సంఘంలో ప్రభువు కొరకు చాలా పనిచేశారు. మురమండలో కమ్మ కులస్థురాలు రాహేలమ్మ. నతానియేలు గారు ఆమెను దర్శించునప్పుడల్లా పరమభక్తుడని భావిం చింది. శూద్రులు, ఇతరులు ఈమెను శ్రమలు పెట్టినందున ఈమెను, కుమార్తెను నర్సాపురంలోనున్న మిషనరీ వారి స్వాధీనానికి నతానియేలు గారు అప్పగించారు. తమ్ముడు జేమ్సు, చెల్లెండ్రు మాణిక్యమ్మ, మారమ్మ గార్లు ప్రభువుని నమ్మగా, వారిని రెవ. ఏ.వి. టింపిని దొరగారికి అప్పగించి విద్య నేర్పించి, సువార్తికులగునట్లు చేసారు. జెర్మియా అనే మరియొక తమ్ముడు కూడా ఈయన బోధ వల్లనే క్రీసుని నమ్మాడు. తన అక్క కుమారులగు అంద్రెయ, రూబేను, జగన్నాధమ, తన స్వంత బిడ్డలు ఈయన బోధ వల్లనే ప్రభువును నమ్మారు.

**(సశేషం)**

# సువార్తలలోని యేసు కథ



తప్పిపోయిన కుమారుని కథ – చిన్న కుమారునికి అన్నీ ఉన్నాయి. ఒక మనిషికి ఇంట్లో ఏమి కావాలో అన్నీ ఉన్నాయి. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, దేవుడు మానవులకు మాత్రమే కుటుంబము ఏర్పాటు చేశారు. సృష్టిలో ఓ జంట వలన ఉత్పన్నమైన సంతానము సొంతగా ఆహారం సంపాదించుకొనేంత వరకే కలిసి ఉంటాయి. కానీ మానవులలో వివాహము జరిగే వరకు కుటుంబమును విడిచి ఉండరు. అంటే దాదాపు 25 సంవత్సరాల వయసు వచ్చేంతవరకు అంతా కలిసి ఉంటారు.

తప్పిపోయిన కుమారుని కథలో రెండవ కుమారుడు తన ఇంటి కంటే మంచి స్థితి ఒకటి ఉన్నది అని తన అన్న కంటే తను తెలివిగల వాడినని తలంచాడు. దూరదేశాలలో మంచి భవిష్యత్తు ఉందని నమ్మాడు. ఆస్థి కూర్చుకొని వెళ్ళాడు. అదుపులేని జీవితంలో అన్నీ పోగొట్టు కున్నాడు. అంతలో అతను ఉన్న దేశములో కరువు వచ్చింది. ఎవరైనా అతనికి ఏదైనా సహాయం చెయ్యటానికి కూడా వీలు లేని కరువు.

అతని తండ్రి, అతని అన్న దూరంలో ఉన్నప్పటికీ చిన్నకుమారుని స్థితిగతులను గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నారు. అతను వేశ్యతో ధనము ఖర్చు చేస్తున్న సంగతి తెలుసు. డబ్బు అయిపోయిన తర్వాత పందులు తినే పొట్టుతో కడుపు నింపుకోవాలని చూసిన సంగతి కూడా తెలియును. తండ్రి – కుమారుడు తిరిగి తన దగ్గరకి వస్తే బాగుండునని, వస్తాడని, ఎదురు చూస్తున్నాడు. అతని అన్న అయితే అతని మీద కోపంగా ఉన్నాడు.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను అనే మాటకు అర్థం ఈ కథలో మనకు అర్థమవుతుంది. చిన్న కుమారుడు ఇంకా దూరముగా – వాడంత దూరముగా ఉన్నప్పుడు తండ్రి తనని చూచి – కనికరపడి పరుగెత్తి వాని మెడమీద పడి ముద్దు పెట్టుకొనెను. మానవుల యెడల దేవుని ప్రేమను గురించి ఆ దేవుడు చెబితే గానీ సరిగా కుదరదు. కుమారుడు ఎప్పుడైతే హృదయపూర్వకముగా తండ్రి ప్రేమకై ఆయన వైపుకు తిరిగాడో దూరమున ఉండగానే – పరుగెత్తి మెడమీదపడి ముద్దు పెటుకొనుటకు ఆ కుమారుడు ఏ స్థితిలో ఉన్నాడో తండ్రి లెక్కచెయ్యలేదు.

ప్రశస్త వస్త్రము తొడగించి ఇంట్లోకి తీసుకొని వెళ్ళాడు. విందు చెయ్యటం అలా ఉంచితే ఈ నాకుమారుడు చనిపోయి మరల బ్రతికెను అని అంటున్నాడు. నిజంగా చనిపోయిన ఓ బిడ్డ మరలా బ్రతికితే ఆ తండ్రికి ఎంత సంతోషం! అంటే తన దగ్గర నుండి దూరదేశాలకు వెళ్ళి పోయిన కుమారుని గురించి అతను చనిపోయినంత దుఃఖము ఆ తండ్రి అనుభవించాడన్నమాట.

ఇప్పుడు ఆ చిన్న కుమారునికి లోకం తెలిసింది. తనను ఒక్క ప్రశ్న కూడా అడుగకుండా ఇంట్లోకి తీసుకొనిన తండ్రి ప్రేమ అర్థమైనది. తన విషయం తన తండ్రితో విభేదించిన తన అన్న మాట్లాడిన మాటలు విన్నాడు. ఔను ఇకమీదట ఇక్కడ తన తండ్రి దగ్గర ఉన్నదంతా తన అన్నదే! అయితే తన తండ్రి మాత్రం తనకు దక్కాడు.

ఇప్పుడు చిన్నకుమారునికి ఈ లోక సంపద, లోకమిచ్చే ఆనందం అంతా అర్థమయింది. తన దగ్గర డబ్బు అయిపోయినప్పుడు కరువు రాకపోతే లోకం అర్థమయ్యేది కాదు. తన ఆస్థిని తనతో కలసి అనుభవించిన వారందరూ తనను వదలి వెళ్ళిపోయినప్పటికి తండ్రి తనను ఒక్కమాట కూడా అనలేదు అనే భావన అతని తండ్రి ప్రేమను ఎరుగు నట్లు చేసింది. తను దూరదేశములో దుర్వ్యాపారముల పాలు చేసిన ఆస్థి తన తండ్రి రెక్కల కష్టం. తన తండ్రి శ్రమించినది. తను ఆయనకు ఎంతో అన్యాయం చేశాడు. కానీ ఆయన ఒక్కమాట కూడా అనలేదే!

అదే! దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. పైన చెప్పిన తప్పిపోయిన గొఱ్ఱె, తప్పిపోయిన నాణెం, తప్పిపోయిన కుమారుడు, ఈ మూడు ఉపమానములలోను దేవునికి ఎప్పుడు సంతోషము కలుగుతుందో నిరూపించ బడినది.

**(సశేషం)**

# ...పరులే నిన్ను పొగడదగును

1958 – 61వరకు ఒంగోలు సి.యస్.ఆర్. శర్మ కాలేజిలో బి.ఎ. చదువుతున్న రోజులు. 1960లో మా పేట క్రిస్టియన్ యూత్ అసోసియేషన్‌కి ప్రెసిడెంటుగా ఎన్నికయి నాను. మా పేటలోని యవ్వనస్తులందరు నన్ను గౌరవించి, ప్రేమించేవారు. అందువలన ప్రతి ఆదివారం మేమంతా కలసి టౌనులో కరపత్రికలు పంచి వచ్చి సాయంకాలం పేటలోనే ఎవరింట్లోనయినా ప్రార్థన పెట్టినపుడు, పేటలో ఉండే పెద్దవాళ్ళు ఎవరయినా వాక్యము చెప్పేవాళ్ళు. ఇంకా అనేకమయిన విషయాలు అన్నీ ప్రభువునకు సంబంధ మయినవే జరిగించే వారము.

మా మిషనరీగారు క్లౌ దొరగారి చిన్న కుమార్తె మనుమడైన మార్టిన్ దొరగారు. ఆయన సలహా మేరకు అప్పుడు ఒంగోలులో ఉన్న 11 క్రైస్తవపేటలు లేక పాళెం లలో ఉన్న యవ్వనస్తుల కూడికలు అందరు ప్రతినెల ఆఖరి ఆదివారం పెద్దచర్చిలో కలుసుకొని పెద్ద కూడికగా ఒంగోలు క్రైస్తవ యూనియన్‌గా జరిపించాలని, ఈ సభ నడిపించ డానికి ఈ 11 పాళెంలలోని ఆఫీసు బేరర్సు కూడుకొని ఒక్క సంవత్సర కాలపరిమితి కల్గిన స్టాఫ్‌ని ఎన్నుకోవాలని చెప్పారు.

ఒంగోలులోని క్రైస్తవ పురప్రముఖులలో ఇద్దరిని ఈ ఒంగోలు టౌన్ ర్యాలీకి సలహాదారులుగా ఏర్పరచు కోవాలని చెప్పారు. అదేవిధముగా నాటి చెట్టి భానుమూర్తి గారి కుమారుడు ప్రసాదరావుగారిని, కంచర్ల కృపారావు గారిని సలహాదారులుగా ఏర్పాటు చేసుకొన్నారు. ప్రెసిడెంటుగా ఎన్నికయిన యవనస్తుడు ప్రతినెల ఆ ర్యాలీని నడిపించవలసి ఉంది. చర్చి డయాస్ మీద మూడు కుర్చీలు ఉంటాయి. మధ్యలో ఎత్తైన కుర్చీ ఎత్తుగా ఉండి పాస్టరు గారు ప్రతి ఆదివారం ఉపయోగిస్తారు. నెలకి ఒకసారి జరిగే ర్యాలీలో దానిని నడిపించే యవ్వనస్తుడు ఆ కుర్చీలో కూర్చుంటాడు.

రెండు సంవత్సరాలు గడచిపోయిన తర్వాత మూడవ సంవత్సరంలో నన్ను ప్రెసిడెంటుగా ఎన్నుకొన్నారు. మూడవ సంవత్సరం అంతా జయకరముగా ప్రతి నెలా ర్యాలీ జరిగింది. నాల్గవ సంవత్సరము కూడా నన్నే ప్రెసిడెంటుగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. మూడు నెలలు గడచిన తర్వాత ప్రపంచ సి.యి. సెక్రెటరీ అమెరికా నుండి ఒంగోలును దర్శింపవస్తున్నారని, వారు ఒంగోలు వచ్చినప్పుడు యూత్ ర్యాలీని ఏర్పాటు చేసి సెక్రెటరీ గారి ప్రసంగము ఏర్పాటు చేయాలని, పాస్టరుగారి సూచన మేరకు ఆరోజు "ర్యాలీ"ని నడిపించటానికి పట్టణ క్రైస్తవ ప్రముఖుల లో ఒకరిని ఆహ్వానించాలి అన్నారు.

అయితే ఈ టౌను ర్యాలీకి ప్రెసిడెంటుగా ఉన్న వారే ఆ రోజు కూడా నడిపించాలని పాలపర్తి క్లైవ్ మోజస్ గారు సూచించారు. కానీ పాస్టరు అందుకు ఒప్పుకోలేదు. జరగబోయేది గొప్ప మీటింగు కాబట్టి యవ్వనుడైన ర్యాలీ ప్రెసిడెంటు నడుపలేడు అన్నాడు.

ప్రెసిడెంటు అయిన సామ్యేలుకు ఈ ర్యాలీని నడిపించే సామర్థ్యము ఉన్నదని గడచిన సంవత్సరం సామ్యేలును గమనించిన వారందరికి తెలుసును. 'ర్యాలీ' సలహాదారులైన శ్రీ చెట్టి ప్రసాదరావుగారిని, కంచర్ల కృపారావుగారిని సలహా అడగాలని సూచించారు.

సలహాదారులిద్దరు కూడా – పాస్టరు గారు చేసిన సూచన సరియయినది. ఆ రోజు ర్యాలీని టౌనులోని ఓ పెద్ద విద్యాధికునిచే నడిపించాలి అని సలహా ఇచ్చారు. నేను అవాక్కయ్యాను. ఎందుకంటే సలహాదారులిద్దరు పక్షపాతము చూపిస్తున్నారని అందరికి తెలుసు. అయినా నేను సలహాదారులతో 'అలా అయితే మీరే చెప్పండి – ఆ రోజు ర్యాలీని ఎవరు నడిపించాలో. వారిని నేను, సెక్రెటరీ క్లైవ్ గారు వెళ్ళి ఆహ్వానిస్తాము' అన్నాను.

వారు డా॥ పుల్లేటికుర్తి రవివర్మ, ఎ.బి.యం. హైస్కూల్ హెడ్ మాస్టరు గారి పేరు సూచించారు. ఆరాత్రి

సెక్రెటరీ క్లైవ్ మోజస్ గారితో కలసి రవివర్మ గారింటికి వెళ్ళాము. వారు సాదరంగా ఆహ్వానించి, సంగతి తెలుసు కొని మీ 'ర్యాలీ ప్రెసిడెంటు ఎవరు?' అన్నారు. 'నేనే!' అన్నాడు. 'అయితే నీవు ఆ కూటము నడిపించలేవా?' అన్నారు. 'నడిపించగలను కానీ అడ్వయిజర్లు, పాస్టరు గారి సూచన ప్రకారం మీ దగ్గరకు వచ్చాము' అన్నాడు సామ్యేలు. ఆయన కొంచెం ఆలోచించి ఒప్పుకున్నారు.

హృదయ వేదనతోను, అవమానము తోను నిండి, ఇంటికి వెళ్ళి గదిలో మోకరించి ప్రార్థించాను. క్రైస్తవ సమాజములో నాయకులకు ఉన్న కుళ్ళు, కపట హృదయముకు – దేవుని జోక్యం అవసరమని ప్రార్థించి బైబిలు తెరిచాడు.

'నీ నోరు కాదు – అన్యుడే, నీ పెదవులు కాదు పరుడే నిన్ను పొగడదగును' అనేమాట కనబడింది. నమ్మలేకపోయాను, మరలాచూశాను. అది సామెతలు 27:2. మళ్ళీ 'రేపటిదినమును గూర్చి అతిశయ పడకుము. ఏ దినమున ఏది సంభవించునో అది నీకు తెలియదు. 'నీ నోరు కాదు అన్యుడే – నీ పెదవులు కాదు పరులే, నిన్ను పొగడదగును' అని వ్రాసి ఉంది. హృదయము తేలిక అయినది.

1961 మే నెల రెండవ తారీఖున సాయంకాలం ఒంగోలు పట్టణ జూవెట్ మెమోరియల్ చర్చి క్రింద, పైన పూర్తిగా ఆహ్వానితులందరు 11 క్రైస్తవ పాఠశాలముల యవ్వనస్తు లందరితో నిండిపోయింది. పాస్టరుగారు ప్రార్థన చేసి 'ఈ కూడికను నడిపించేవారిని – ర్యాలీ ప్రెసిడెంటు అయిన సామ్యేలు రాజేంద్రగారు ఆహ్వానిస్తారు' అని క్రిందకు వెళ్ళి కూర్చున్నారు. నేను

డయాస్‌మీదకు వచ్చి 'ర్యాలీని గౌరవ నీయులు డా॥ రవివర్మ గారు నడిపిస్తారు గనుక వారిని వేదిక మీదకు రావాలసినదిగా ఆహ్వానిస్తు న్నాను' అన్నాను. రవివర్మ గారు లేచి వేదిక మీదకు వచ్చి అక్కడ ఉన్న మూడు కుర్చీలలో అధ్యక్షుని మధ్య కుర్చీలో కూర్చోకుండా ప్రక్క కుర్చీలో కూర్చున్నారు. నేను వారిని మధ్యకుర్చీలో కూర్చో వలసినదని చెప్పి, ఆ ప్రోగ్రాం కాగితం వారిచేతికి ఇచ్చాడు.

రవివర్మ గారు ప్రోగ్రాం కాగితం చేతపట్టుకొని నేరుగా మైకు వద్దకు వెళ్ళి నన్ను ప్రక్కన నిలుచుండ మని 'ఈ ర్యాలీ యవ్వనస్తులది. ఈ పట్టణములోని అన్ని సి.యి.ల యవ్వనస్తులది. అందరూ కలసి ఈ యవ్వనస్తుని అందుకై గెలిపించారు. గత సంవత్సరము నుండి ఈ ర్యాలీ వారు గొప్ప సంగతులు సాధించారు. ఈ ర్యాలీ ప్రెసిడెంటు సామ్యేలు నాకు తెలుసు. ఇతను నా స్టూడెంటు. యస్.యస్.యల్.సి. లో ఫస్ట్‌టైం 307 మార్కులతో పాసయ్యాడు. హైస్కూలులో ఉన్నప్పుడు ఎన్నో కార్యక్రమా లలో పాల్గొని అనేక బహుమతులు పొందాడు. అది తర్వాత సంగతి.

ఈ ర్యాలీ ఇతను నడుపలేడని మీరు భావిస్తే వెంటనే ఎలక్షన్ పెట్టి ఈ ర్యాలీ నడిపించే సామర్థ్యము గలవానిని ఎన్నుకోవాలి. ఇది ఇక్కడ ఉన్న వీరి అడ్వయిజర్సు ఇవ్వవలసిన సలహా. అంతేగానీ యవనస్తుల 'ర్యాలీ'ని నన్ను నడిపించమని అడగటానికి ఈ ప్రెసిడెంటు ను పంపించటం నన్ను అవమానించడమే అని భావిస్తూ – సభ తరుపున ఈ ప్రెసిడెంటుకు నేను క్షమాపణ చెప్పి ఈ సభను వారే నడిపించాలని కోరుతున్నాను' అని సామ్యేలును తీసుకొని వెళ్ళి వేదిక మీద మధ్య కుర్చీలో కూర్చుండ బెట్టి రవివర్మగారు క్రిందికి దిగి వెళ్ళిపోయి కూర్చున్నారు.

సామ్యేలుకు బైబిల్‌లో ప్రభువు తనకు ఇచ్చిన వాగ్దానము గుర్తుకు వచ్చింది. పాస్టరుగారివైపు, అడ్వయిజర్ల ఇద్దరి వైపు చూచాడు. వారి తలలు క్రిందకి వాలి ఉన్నాయి.

చేతిలో ప్రోగ్రాం కాగితం తీసుకొని 'ఈ సభకు ముఖ్య అతిథిగా అంతర్జాతీయ సి.యి. సొసైటీ సెక్రెటరీ గారిని వేదిక మీదకు ఆహ్వానిస్తున్నాను' అన్నాడు. సెక్రెటరీ గారు వచ్చి రెండవ స్థానములో కూర్చున్నారు. సామ్యేలు సభను జయకరముగా నడిపి ముగించారు.

**(సమాప్తం)**